తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి : 02 సంచిక 336 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి శుక్రవారం 23-5-2025 పేజీలు : 12 వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




## బీజేపీపై రెండే నిమిషాలా?

**రజతోత్సవ సభలో ఆ పార్టీని ఇంకా టార్గెట్ చేసి ఉండాల్సింది డాడీ : లేఖలో కవిత**

**బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు కవిత 7 పేజీల లేఖాస్త్రం**



**హైదరాబాద్, మే 22:** కిందటి నెలలో వరంగల్‌లో నిర్వహించిన పార్టీ రజతోత్సవ సభలో బీజేపీని లక్ష్యంగా చేసుకుని ఇంకా గట్టిగా మాట్లాడాల్సి ఉందంటూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత స్వదస్తూరీతో లేఖ రాశారు. కేసీఆర్ అలా చేయకపోవడం వల్ల.. బీఆర్ఎస్ భవిష్యత్తులో బీజేపీతో పొత్తు పెట్టుకుంటుందనే ఊహాగానాలు మొదలయ్యాయని అందులో పేర్కొన్నారు. బీజేపీపై కేసీఆర్ ఇంకా బలంగా మాట్లాడాలని తనకు కూడా ఉందని తెలిపారు. మే 2వ తేదీన ఆమె రాసిన ఏడు పేజీల లేఖ.. గురువారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. "డాడీ.. సభ విజయవంతం అయినందుకు ముందుగా మీకు శుభాకాంక్షలు. ఈ సందర్భంగా నా దృష్టికి వచ్చిన కొన్ని సానుకూల, ప్రతికూల స్పందనలను మీతో పంచుకోవాలనుకుంటున్నాను." అంటూ తొలి మూడు పేజీల్లో సానుకూల అంశాలను ప్రస్తావించిన ఆమె.. తర్వాతి నాలుగు పేజీల్లో ప్రతికూల అంశాల గురించి సవివరంగా వెల్లడించారు. కాంగ్రెసపై కిందిస్థాయిలో నమ్మకం పోయిందని ఆ లేఖలో పేర్కొన్న ఆమె.. ఆ పార్టీకి ప్రత్యామ్నాయం బీజేపీ అవుతుందేమో అనే భావనను పార్టీ కార్యకర్తలే వ్యక్తం చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు.

## పాక్‌ను మోకాళ్లపై
# కూర్చోబెట్టాం
### ఇక ప్రతి ఉగ్ర దాడికీ మూల్యం చెల్లించక తప్పదు

**నా ఒంట్లో ప్రవహించేది రక్తం కాదు.. సిందూరం**

**రహీంఖాన్ ఎయిర్‌బేస్ ఇంకా ఐసీయూలోనే..**

**రాజస్థాన్ బికనేర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా**

**బికనేర్, మే 22:** 'మన సాయుధ బలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. త్రివిధ దళాలు ఎలాంటి చక్రవ్యూహం పన్నాయంటే.. వాటి దెబ్బకు పాకిస్థాన్ మోకరిల్లింది' అని ప్రధాని మోదీ అన్నారు. ఇక ప్రతి ఉగ్రవాద దాడికి ఆ దేశం భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. తన వంట్లో ప్రవహించేది రక్తం కాదని.. వేడి సిందూరమని స్పష్టం చేశారు. మహిళల సిందూరం గన్‌పౌడర్‌గా మారితే ఏమవుతుందో శత్రువులు కళ్లారా చూశారని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ప్రధాని మొదటిసారి రాజస్థాన్ వచ్చారు. బికనేర్‌లో బహిరంగ సభలో ప్రసంగించారు. పహల్గాంలో ఉగ్రవాదులు కురిపించిన బుల్లెట్ల వర్షానికి 140 కోట్ల మంది భారతీయుల గుండె గాయపడిందన్నారు. అయితే, మన మహిళల నుదుట బొట్టు చెరిపేసినవారిని మన సైనికులు మట్టిలో కలిపేశారని చెప్పారు. 22 నిమిషాల్లో ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేశారన్నారు. 'సాధారణంగా నేను ప్రశాంతంగా ఉంటాను. దేశం విషయానికొస్తే మాత్రం తీవ్ర భావావేశంతో, సంకల్పంతో నా రక్తం వేడెక్కుతుంది. మోదీ నరాల్లో రక్తం కాదు.. వేడివేడి సిందూరం ప్రవహిస్తోంది" అని మోదీ అన్నారు. "పాక్ ఏనాడూ మనపై ప్రత్యక్ష యుద్ధంలో గెలవలేదు. అందుకే ఉగ్రవాదాన్ని ఆయుధంగా వాడుతోంది. ఇకపై భారత్‌పై ఉగ్రదాడికి దిగితే ఆ దేశం ప్రతి పైసాకూ అడుక్కోవలసి వస్తుంది. భారతీయుల నెత్తుటితో ఆటలాడితే మూల్యం చెల్లించక తప్పదు. ఇది మా దృఢ సంకల్పం. ప్రపంచంలోని ఏ శక్తీ ఈ విషయంలో మనల్ని కదిలించజాలదు. ఆపరేషన్ సిందూర్.. యావత్ భారత ఉగ్రరూపం. ఇదే భారత నూతన రూపం" అని తేల్చిచెప్పారు. 2019లో బాలాకోట్ దాడుల తర్వాత రాజస్థాన్‌లోనే చురులో తొలి సభ నిర్వహించానని ప్రధాని గుర్తుచేశారు. 'దేశాన్ని తలవంచనివ్వనని ఈ మట్టిపై శపథం చేశా.. ఇప్పుడు మళ్లీ రాజస్థాన్‌లోని బికనేర్



వీరభూమి నుంచి చెబుతున్నాను..' భారతీయుల నెత్తురు కళ్లచూసిన వాళ్లు ప్రతి రక్తపు బొట్టుకూ మూల్యం చెల్లించారు. భారత్ నోరుమూసుకుని కూర్చుంటుందని అనుకున్నవాళ్లు ఇప్పుడు తమ ఇళ్లలో దాక్కున్నారు. తమ ఆయుధాలు చూసి గర్వించినవాళ్లు.. వారి శిథిలాల కిందే సమాధి అయ్యారు. అయితే పహల్గాంలో ఉగ్రదాడికి ఇది ప్రతీకారం కాదు.. కొత్త తరహా న్యాయం. పాక్‌తో ఇక వాణిజ్యం గానీ, చర్చలు గానీ ఉండవు. పాక్ ఆక్రమిత కశ్మీరుపైనే చర్చిస్తాం. అణు బెదిరింపులకు భయపడేది లేదు' అని స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌కు రూ.13,954 కోట్లు

**త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం**


**సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి**



**హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, మే 22:** హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడానికి ఎన్ని నిధులైనా వెచ్చించడానికి సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని, ఇప్పటికే పాలనాపరమైన అనుమతులు ఇచ్చిన రూ.13,954 కోట్ల పనులను త్వరలో పట్టాలెక్కిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. నగరంలో మూడు ప్రాంతాల్లో మెట్రో విస్తరణకు రూ.19,579 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. గురువారం ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సచివాలయంలో పాత బస్తీ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. రూ.7,400 కోట్లతో 20 టీఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్‌కు తీసుకురానున్నామని తెలిపారు. యాకత్‌పురాలో 50 పడకల ఆస్పత్రి భవన నిర్మాణానికి కావలసిన స్థలానికి తక్షణమే ఎన్‌వోసీ ఇవ్వాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆదేశించారు. కాగా, నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకానికి బ్యాంకర్లు సహకరించాలని భట్టి విజ్ఞప్తి చేశారు. గురువారం రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 2న రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఈ పథకం మంజూరు పత్రాలు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.6,250 కోట్లు సబ్సిడీ రూపేణా ఇవ్వనుందని తెలిపారు.

## ట్రంప్ జోక్యం లేదు

**కాల్పుల విరమణకు పాకిస్థానే దిగొచ్చింది: జైశంకర్**



**న్యూఢిల్లీ, మే 22:** భారత్, పాక్ మధ్య శాంతి స్థాపనకు మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించుకోవడాన్ని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తీవ్రంగా ఖండించారు. ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం వెనుక వాస్తవంగా ఏం జరిగిందో ఆయన నెదర్లాండ్స్‌కు చెందిన ఎన్‌వోఎస్ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు. 'రెండు దేశాలు పరస్పరం మాట్లాడుకోవడానికి మాకు హాట్‌లైన్ వ్యవస్థ ఉంది. కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నామని మే 10న మాకు పాక్ ఆర్మీ నుంచి సందేశం వచ్చింది. దానికి అనుగుణంగా మేం స్పందించాం' అని జైశంకర్ తెలిపారు. ఉద్రిక్తతల సమయంలో అమెరికాతో సహా అనేక దేశాలు తమతో సంప్రదింపులు జరిపాయని అయితే ద్వైపాక్షిక చర్చలతోనే సమస్య పరిష్కారమైందని ఆయన స్పష్టం చేశారు. 'అమెరికా.. అమెరికాలోనే ఉంది. ఆ దేశ ఉపాధ్యక్షుడు వాన్స్ మన ప్రధాని మోదీకి ఫోన్ చేశారు. విదేశాంగ మంత్రి రూబియో నాతో ఫోన్‌లో మాట్లాడారు. ఇతర దేశాల తరహాలోనే వారు పాక్‌తో కూడా సంప్రదింపులు జరిపారు. అదేవిధంగా కొన్ని గల్ఫ్ దేశాలు కూడా భారత్‌ను సంప్రదించాయి. రెండు దేశాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నప్పుడు ప్రపంచ దేశాలు వారికి కాల్ చేయడం సాధారణమే. అయితే కాల్పుల విరమణ, సైనిక చర్యలు ఆపేయడం అనేది భారత్, పాక్ మధ్య నేరుగా జరిగిన ఒప్పందం. ఫైరింగ్ ఆగాలని పాకిస్థానీలు కోరుకుంటే దాని గురించి వారే మాకు చెప్పాలి. వారి డీజీఎంవో మా డీజీఎంవోకు ఫోన్ చేసి ఈ విషయాన్ని చెప్పాల్సి ఉంటుందని అమెరికాతో పాటు మాతో మాట్లాడిన ప్రతి ఒక్కరికీ స్పష్టంగా చెప్పాం. చివరకు అదే జరిగింది' అని జైశంకర్ వెల్లడించారు. ఇదిలా ఉండగా, ప్రతి అంశంలో పాక్‌కు వత్తాసు పలుకుతూ వస్తున్న తుర్కియే.. మొదట సీమాంతర ఉగ్రవాదాన్ని వీడాలని పాకిస్థాన్‌కు చెప్పాలని భారత్ స్పష్టం చేసింది.

## ఐటీ ఇలాకాలో
# బ్యూటీల తడాఖా
### శిల్పారామంలో ప్రపంచ సుందరి పోటీదారుల ఆటాపాటా

**టాలెంట్ ఫినాలేలో 24 మంది ఫైనలిస్టుల పోటాపోటీ**

**'ఢోల్ బాజే..' పాటకు ఆకట్టుకున్న నందినీ గుప్తా నృత్యం**

**'రాను.. బొంబైకి రాను' పాటకు నైజీరియా భామ స్టెప్పులు**

**టాలెంట్ ఫినాలే విజేతగా ఇండోనేషియా**

**హైదరాబాద్, మే 22:** హైదరాబాద్‌లో ఐటీకి చిరునామా అయిన హైటెక్ సిటీ ప్రాంతం మిస్ వరల్డ్ 2025 పోటీదారుల ఆటాపాటలతో గురువారం ఉర్రూతలూగింది. హైటెక్ సిటీలోని సైబర్‌టవర్స్‌కు ఎదురుగా ఉన్న శిల్పారామంలో ప్రపంచ సుందరీమణులు గురువారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు గడిపారు. శిల్పారామంలో మహిళా సంఘాల ఉత్పత్తులను పరిశీలించారు. కొనుగోలు చేశారు. అలాగే అక్కడున్న మట్టి పాత్రల తయారీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్న చిన్న కుండలు చేసి ఆనందించారు. అనంతరం సాయంత్రం జరిగిన టాలెంట్ ఫినాలే పోటీకి ఎంపికైన 24 దేశాల ప్రతినిధులు తమ సంగీత, నృత్య ప్రదర్శనలతో అదరగొట్టారు. అమెరికా ప్రతినిధి నృత్యంతో ప్రారంభమై దాదాపు రెండున్నర గంటలపాటు నిర్విరామంగా సాగిన ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగింది. వందలాది ప్రేక్షకుల కేరింతలు, చప్పట్లతో హైటెక్ సిటీ మార్మోగిపోయింది. నాలుగు ఖండాల నుంచి ఎంపికైన 24 మంది అందాల భామలు టాప్-10 జాబితాలో చోటు సాధించాలంటే టాలెంట్ ఫినాలే పోటీలు చాలా కీలకం. దీంతో పోటీదారులంతా తమ పూర్తిస్థాయి ప్రతిభను ప్రదర్శించేందుకు ప్రయత్నించారు. ఇటీవల అత్యంత ప్రజాదరణ పొందిన 'రాను బొంబయికి రాను'... అనే తెలంగాణ జానపద పాటపై నైజీరియా భామ చేసిన ఇండో ఆఫ్రికన్ నృత్యం ఆహూతులను అమితంగా ఆకట్టుకుంది. ఫ్లోర్ డ్యాన్స్ ద్వారా ఈస్టోనియా భామ, 'ఐ లవ్ స్టోరీస్' అనే అద్భుత గీతంతో బ్రెజిల్ భామ సభికులను ఉర్రూతలూగించగా.. ఐస్ స్కేటింగ్ అద్భుత ఏవీ విన్యాసంతో నెదర్లాండ్ భామ సత్తా చాటింది. పియానోతో చెక్ రిపబ్లిక్, డ్యాన్స్‌తో అర్జెంటీనా భామ, తమ దేశ సంప్రదాయ నృత్యంతో శ్రీలంక ప్రతినిధి అనుది గుణశేఖర ప్రేక్షకులను కట్టిపడేశారు. నృత్యంతో ఇటలీ, ఏరోబిక్స్‌తో ట్రినిడాడ్, పియానోతో జర్మనీ అందాల భామలు సత్తా చాటారు. అత్యవసర వేళల్లో సీపీఆర్ ఎలా చేయాలో వేల్స్ ప్రతినిధి వినూత్నంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. హిందీ చిత్రం రామ్‌లీలాలోని 'ఢోల్ బాజే ... పాటకు భారత ప్రతినిధి నందిని గుప్తా చేసిన నృత్యం పోటీల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె నృత్యం చేస్తున్నంతసేపు ప్రేక్షకులు చప్పట్లు, కేరింతలతో ఆమెను ప్రోత్సహించారు. చివరగా కెన్యా భామ జుంబా డీజేతో పోటీ ముగిసింది. చివరగా డీజేతో 24 దేశాల ప్రతినిధులు చేసిన నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. అందరి ప్రదర్శన అనంతరం తొలి మూడు స్థానాలను నిర్వాహకులు ప్రకటించారు. అద్భుత పియానో ప్రదర్శనతో ఆకట్టుకున్న ఇండోనేషియా సుందరి మోనికా కేజియాను టాలెంట్ ఫినాలే విజేతగా ప్రకటించారు. కామెరూన్, ఇటలీ ప్రతినిధులు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. ఈ పోటీలో భారత్ తొలి మూడు స్థానాల్లోనూ నిలవకపోవడంతో కార్యక్రమానికి వచ్చిన ప్రేక్షకులు నిరాశ చెందారు. విజేతగా నిలిచిన ఇండోనేషియా భామ.. నందినీ గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్న ఆసియా ఓషియానా ఖండం నుంచి ఉండటంతో.. ఈ పోటీలో భారత్‌కు విజయావకాశాలు తగ్గాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు.



## భూ భారతి దరఖాస్తులకు
# స్పెషల్ సెల్

**రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు రెవెన్యూ అధికారుల నియామకం**

**ప్రతి మండలానికి 6-8 మంది సర్వేయర్లు..**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

**ఖమ్మం/హైదరాబాద్, మే 22 :** రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన భూ భారతి-2025 చట్టం కింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ఎక్కడా అవినీతికి అవకాశం లేకుండా పర్యవేక్షణకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టిందని, ఇందుకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం ఖమ్మం కలెక్టరేట్‌లో భూ భారతి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. భూభారతి చట్టం వచ్చిన తర్వాత 33 జిల్లాల్లో 29 జిల్లాల్లో ప్రత్యక్షంగా వెళ్లి సదస్సులు నిర్వహించామని, పైలెట్ ప్రాజెక్టు కింద పెట్టిన నాలుగు మండలాల్లో ఒకటైన నేలకొండపల్లిలో 3,200దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 50శాతం సాదాబైనామాలు గురించి ఉన్నాయన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్‌తోపాటు రెవెన్యూ యంత్రాన్ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద ప్రభుత్వం 4.50 లక్షల లక్షల ఇళ్లను నిర్మించనుందని, ఇందులో 1.90 లక్షల మంది లబ్ధిదారులను ఇప్పటికే ఎంపిక చేశామని, మరో 2.50 లక్షల మంది ఎంపిక కూడా త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. జూన్ 2న వెయ్యి కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశం చేయనున్నాయని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు ప్రతి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల ఇళ్ల సమస్యల పరిష్కారం, అక్రిడేషన్ల మంజూరుపై ప్రెస్‌అకాడమీ



చైర్మన్‌తోపాటు యూనియన్ ప్రతినిధులతో చర్చలు చేపట్టామని, త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. భూ విస్తీర్ణం, భూ లావాదేవీల ఆధారంగా ప్రతి మండలానికి 6 నుంచి 8 మంది సర్వేయర్లను నియమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పొంగులేటి తెలిపారు. తొలి విడతలో 5 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకుంటున్నామని చెప్పారు. సచివాలయంలో సమీక్ష సందర్భంగా మాట్లాడుతూ లైసెన్స్‌డ్ సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈ నెల 26నుంచి శిక్షణ ఇస్తామని చెప్పారు. నిజాం కాలం నుంచి సర్వే జరగని, ఇప్పటి వరకు సర్వే రికార్డులు లేని 413నక్ష గ్రామాల్లో రీ సర్వే నెల రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు.

# గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం పట్ల హర్షం

**ఫరూక్ నగర్ మాజీ జడ్పీటీసీ పి. వెంకట్రాం రెడ్డి**



తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల ఫరూక్ నగర్ మండల మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకుడు పి వెంకట్రాం రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత శాఖ మంత్రి సీతక్కలకు ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. సర్పంచుల పదవీకాలం మూడు సంవత్సరాల ముందు నుండి బిల్స్ రాక చాలా ఇబ్బంది పడ్డారని గత ప్రభుత్వంలో స్థానిక సంస్థలకు గౌరవం లేకుండా ఇష్టానుసారంగా ఎప్పుడు చూసినా ఎస్టిఓ ఫ్రీజింగ్ మాత్రమే ఉండేదని చాలా ఇబ్బంది పడ్డ సర్పంచులకు ఈ ప్రభుత్వం ఊరటనిస్తూ 153 కోట్ల రూపాయలను విడుదల చేసిందని దాదాపు పదివేల పెండింగ్ బిల్లులను క్లియర్ చేసినట్లు వెంకట రామ్ రెడ్డి తెలిపారు. గ్రామ స్వరాజ్యం బలపడే విధంగా గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి ఎంతో ఊరటను ఇచ్చారని ఈ సందర్భంగా కొనియాడారు. గత ప్రభుత్వంలో సర్పంచుల పదవీ కాలానికి మూడు సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులకు గురిచేసారనికొంతమంది సర్పంచులు ఆత్మహత్యలకు కారణమయ్యారని గత ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎన్నో సందర్భాల్లో మాజీ సర్పంచులు తమ గోడు ఆవేదన నిత్యం వెల్లబోసుకునే వారని కాంగ్రెస్ ప్రభుత్వం వారి బాధలను అర్థం చేసుకొని నిధులు విడుదల చేసిందని వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు..

# ఆపత్కాలంలో ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్..

**నీలం మధు ముదిరాజ్..**





పటాన్ చెరు పరిధిలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి(%జఏీ=ఫీ%) చెక్కుల అందజేత.. పేదలకు వైద్యం అందించడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆపత్కాలంలో ఆపన్న హస్తంల ఆదుకుంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన నలుగురు లబ్ధిదారులు తెల్లాపూర్ మున్సిపాలిటీ-టి. శంకర్ (?1,20,000/-) ఇస్నాపూర్ చిట్కుల్ కి చెందిన యాదయ్య గారి మేనల్లుడు కొండాపురం మండలం టెర్పోల్ - టి. అనంతయ్య (?60,000/-) ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ - కె. పెంటమ్మ(?32,500/-) పటాన్ చెరు మండలం రుద్రారం - పి సమంత(32,500/-) మొత్తం ?2,45,000/- విలువగల సీఎం రిలీఫ్ ఫండ్(%జఏీ=ఫీ%) చెక్కులను ఆయన స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ హరిప్రసాద్ రెడ్డి,ముత్తంగి అశోక్,మధుసూదన్, పాండు యాదవ్, యాదయ్య,%ఎఫ్ట% వెంకటేష్, ప్రభు, కిట్టు,రాఘవేంద్ర,మహేష్,గోపాల్, శ్రీనివాస్,అనిల్,గణేష్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# యుగాంతానికి కౌంట్ డౌన్ స్టార్ట్ ..హెచ్చరించిన శాస్త్రవేత్తలు



యుగాంతానికి డేట్ ఫిక్స్ అయిందా? ప్రపంచం అంతరించేందుకు ఆల్రెడీ కౌంట్ డౌన్ మొదలైందా? భూమి వైపు ఓ భారీ గ్రహశకలం దూసుకొస్తున్న నేపథ్యంలో జరుగుతున్న ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న చర్చ ఇదే. కొంతమంది సైంటిస్టులు కూడా యుగాంతం జరిగే చాన్స్ ఉందని స్పష్టం చేస్తున్నారు. భూమి వైపు 2003%ుు%4అనే గ్రహశకలం అత్యంత వేగంగా దూసుకువస్తోంది . ఎంతలా అంటే ఆ గ్రహశకలం చిన్న డ్వార్ఫ్ కనుక ఇస్తే భూమి తునాతునకలు అయ్యే రేంజ్ లో వచ్చేస్తోంది. 100అంతస్తుల భవనం అంత ఎత్తు ఉండటంతోపాటు గంటకు 50వేల కిలోమీటర్ల వేగంతో ఈ గ్రహశకలం భూమి వైపు దూసుకువస్తోంది. అయితే ,అంతపెద్ద గ్రహశకలం భూమివైపు రావడానికి మరెంతో దూరం లేదు. మే 24న భూమిని సమీపించనుందని సైంటిస్టులు తేల్చేశారు. సాయంత్రం 4గంటల7 నిమిషాల సమయంలో భూమికి పెను ప్రమాదం ఉండొచ్చునని చెప్పారు. అయితే, 2003%ుు%4 అనే గ్రహశకలం మే24న భూమికి అత్యంత సమీపంగా వెళ్తుందని , కాకపోతే ఆ భూమిని ఢీకొట్టే అవకాశం లేదని నాసా చెబుతోంది. భూమి సమీపించే సమయంలో ఆకాశం మరింత ప్రకాశవంతంగా మెరుస్తుందని వెల్లడించింది. అయితే, ప్రమాదం జరగదని కూడా చెప్పలేమని అంటున్నారు సైంటిస్టులు. భూమికి అత్యంత సమీపంగా వచ్చిన నేపథ్యంలో భూమ్యాకర్షణ వలన ఆ గ్రహశకలం గతి మారి, భూమిని ఢీకొట్టే అవకాశాన్ని కొట్టిపారేయలేమని చెబుతున్నారు. అందుకే మే 24న సాయంత్రం అలర్ట్ గా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

# కమిషన్ విచారణలు...విపక్ష నేతలకే ప్రయోజనం !



కాళేశ్వరం విషయంలో అక్రమాలు జరిగాయని జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్ ఏర్పాటు చేశారు. ఆ కమిషన్ గడువు రెండు నెలలు పొగిడించి. కేసీఆర్, హరీష్ రావు, ఈటల రాజేందర్ లకు నోటీసులు ఇప్పించారు. ఇప్పుడు వారిని ప్రశ్నిస్తారు. అయితే అక్కడ కొత్త విషయాలు ఏమీ బయటకు రావు. కానీ మీడియాలో మాత్రం ప్రచారం జరుగుతుంది. తమను వేధిస్తున్నారని.. ప్రజల కోసం పని చేసిన తమను టార్గెట్ చేశారని చెప్పుకుంటారు. బీఆర్ఎస్ అదే హైలెట్ చేస్తుంది. ఇప్పటికి కమిషన్ ఎంత పవర్ ఫుల్ అన్నదానిపై క్లారిటీలేదు.

**కేసీఆర్, హరీష్ రావు విచారణకు రావడం కష్టమే !**

కాళేశ్వరం ప్రాజెక్టుకు అనధికారిక చీఫ్ ఇంజినీర్ గా పని చేసిన కేసీఆర్.. మొదటి టర్మ్ లో నీటి పారుదల మంత్రిగా పని చేసిన హరీష్ రావులతో పాటు ఆర్థిక మంత్రిగా పదని చేసిన ఎంపీ ఈటల రాజేందర్ కూ నోటీసులు జారీ చేశారు. తాను హాజరవుతానని రాజేందర్ ప్రకటించారు. మిగతా ఇద్దరి విషయంలో బీఆర్ఎస్ స్పష్టత ఇవ్వలేదు. ఆ నోటీసులు దూదిపింజతో సమానం అని కేటీఆర్ అంటున్నారు. అంటే పట్టించుకునేది లేదని ఆయన అభిప్రాయం కావొచ్చు. హాజరు కాకుండా ఉండేందుకు కోర్టులకు వెళ్లే అవకాశం ఉంది.

**చత్తీస్‌ఘడ్ విద్యుత్‌పై జస్టిస్ లోకూర్ కమిషన్ నివేదికపై సైలెంట్**

తెలంగాణలో ప్రభుత్వం మారగానే చత్తీస్ ఘడ్ నుంచి తెలంగాణ చేసిన కరెంట్ కొనుగోలు ఒప్పందాలపై విచారణ కోసం జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ఏర్పాటు చేశారు. ఆయన ప్రెస్మీట్లు పెట్టి ఆరోపణలు చేస్తున్నారని కేసీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లడంతో విచారణ కమిషన్ చైర్మన్ ను మార్చారు. జస్టిస్ మదన్ లోకూర్ ను నియమించారు. ఆయన విచారణ పూర్తి చేసి%ా% నివేదిక సమర్పించారు. అసెంబ్లీలో పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు కానీ ఇంత వరకూ దాని గురించి పట్టించుకోలేదు. అందుకే ఏమైనా సీరియస్ టాపిక్స్ ఉంటే సైలెంటుగా ఉండేదుకు అవకాశం ఉండదని భావిస్తున్నారు.

**జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికతో చర్యలు తీసుకోలేరు !**

జస్టిస్ పీసీ ఘోష్..కాళేశ్వరం అవతవకలపై నివేదికలు సమర్పిస్తారు. అందరూ కేసీఆర్ పేరు చెప్పినట్లుగా ఇప్పటికే ప్రచారం జరిగింది. మొత్తం డిజైన్ల దగ్గర నుంచి అన్ని ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. అయితే అందుకే కేసీఆర్ కు ఆ బాధ్యత అధికారికంగా లేదు. ఎవరి పని వాళ్లు చేయాలి. అది అధికారులు చేయలేదు. దానికి బాధ్యత తీసుకోవాల్సింది వాళ్లే. వాళ్లే నిందితులవుతారు. కేసీఆర్ చెప్పాడని తాము చేశామని తప్పించుకోలేరు. ఈ కమిషన్ల తప్పులు ఎక్కడ జరిగాయో విచారణ చేసి నివేదికలు ఇవ్వగలవు కానీ.. చర్యలు తీసుకోలేవు. అయితే వీటి ఆధారంగా ప్రభుత్వం కేసులు పెట్టవచ్చు. అందుకే. ఈ కమిషన్ల వల్ల వేధిస్తున్నారని విపక్ష నేతలు ప్రచారం చేసుకుని రాజకీయ లబ్ది పొందడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది.

## ఆర్థిక సాయం అందజేత



బొల్లారం మున్సిపల్ వెంకట్ రెడ్డి నగర్ కాలనీకి చెందిన గోపి( 36) సంవత్సరాలు నిన్న రాత్రి ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ కి తరలించారు హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఫిట్స్ వచ్చి చనిపోవడం జరిగింది. చనిపోయిన గోపికి ఇద్దరు కొడుకులు పొట్ట గడవడం కోసం 20 సంవత్సరాలుగా కుటుంబం తో కలిసి బొల్లారం జీవిస్తున్నాడు. చనిపోయిన గోపి పేదవాడు కావడంతో కాలనీవాసులు కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి గారిని కలిసి గోపి అనే వ్యక్తి చనిపోవడం జరిగింది సార్ అతని పేదవాడు మీరు ఏదైనా సాయం చేయమని కోరగా ఆనంద్ కృష్ణారెడ్డి ఆ కాలనీకి వెళ్లి అతని మృత దేహాన్ని చూసి చలించిపోయి ఆ కుటుంబానికి పదివేల రూపాయలు అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేయడం జరిగింది. కాలనీవాసులు ఒక దేవుడిలా చెప్పంగానే మరో క్షణం ఆలోచించకుండా వచ్చి ఆ పేద కుటుంబాన్ని ఆదుకున్నందుకు మేము అందరం మీకు రుణపడి ఉంటామని ఆనంద్ కృష్ణారెడ్డి కి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది.

## ప్రత్యేక పూజలు...



హనుమాన్ జయంతి సందర్భంగా పటేల్ కూడా కాలనీలలోని వివిధ హనుమాన్ గుడిలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకొని పటేల్గూడ లోని %దీఎజూా% మెట్రో ఎన్క్లేవ్ మరియు హరివిల్లు హనుమాన్ ఆలయం పటేల్ గూడెం గ్రామం మరియు ఐలాపూర్ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం జరిగింది ప్రజల అభివృద్ధి, శ్రేయస్సే లక్ష్యంగా ప్రతి ప్రతి పనిలోనూ ధర్మంగా, హనుమంతుడి ఆశీస్సులతో అన్ని పనులు ఉద్యోగ్యజయంగా సాగాలని కోరారు "ప్రజల హక్కుల కోసం %-% నిరంతర పోరాటమే మార్గం!" ప్రతి పనిలోను విజయం చేకూరాలని కోరుకుంటూ అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు

## మరో కుట్రకు పాల్పడుతున్న పాక్!



భారత్తో దాయాది దేశం పాకిస్థాన్ మరో కుట్రకు పాల్పడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. పాక్ తన పౌరులను నేపాల్ ద్వారా భారత్కు పంపిస్తుందని తెలుస్తోంది. వారిలో బంగ్లాదేశీయులు కూడా ఉన్నట్లు సమాచారం. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు భారత్-నేపాల్ సరిహద్దుల్లో నిఘాను పెంచారు. నేపాల్ నుంచి వచ్చే ప్రతీ ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాయి. అలాగే అటవీ ప్రాంతాల్లో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి.

## ఘనంగా డాక్టర్ సత్తి గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుక

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా(అనపర్తి, రాజమహేంద్రవరం):**



రాజమహేంద్రవరం గౌతమ్ యూరాలజీ %ఉ% కిడ్నీ సెంటర్ అధినేత డాక్టర్ సత్తి గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుక గురువారం ఘనంగా నిర్వహించారు. అనపర్తి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతుల కుమారుడు డాక్టర్ సత్తి గౌతమ్ రెడ్డి.రంగంపేట మండలం వడిశలేరు గ్రామ వైసీపీ కన్వీనర్ నల్లమాటి భీముడు, పోతుల దివాకర్, నిమ్మలపూడి శ్రీధర్, నిమ్మలపూడి గంగాధర్, కోన సత్తిబాబు డాక్టర్ గౌతమ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు.ఇంకా పలువురు ప్రముఖులు, వైసిపి నేతలు, మాజీ ఎమ్మెల్యే శక్తి సూర్యనారాయణ రెడ్డి అభిమానులు డాక్టర్ గౌతమ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలంగాణ
తెలుగు-వెలుగు
శుక్రవారం 23-5-2025



# ఏపీ మద్యం కుంభకోణం కేసు.. ఆ ఐదుగురూ విదేశాలకు పరార్!

**డిస్టిలరీల నుంచి భారీగా ముడుపుల వసూళ్లు**

**డొల్ల కంపెనీల ద్వారా విదేశాలకు నిధుల మళ్లింపు**

**కూటమి ప్రభుత్వ విచారణతో వెలుగులోకి నిజాలు**

**లుకౌట్ నోటీసుల జారీ.. ఒకరి అరెస్ట్**




ఏపీలో మద్యం కుంభకోణంపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించగానే ఈ అక్రమాల్లో భాగస్వాములైన ఐదుగురు కీలక వ్యక్తులు దేశం విడిచి పారిపోయినట్లు సమాచారం. వీరిలో నలుగురు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో, మరొకరు థాయిలాండ్‌లో తలదాచుకున్నట్లు అధికారులు గుర్తించారు. వీరిపై ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేసి, అన్ని విమానాశ్రయాలు, నౌకాశ్రయాల వద్ద సీబీఐ ద్వారా నిఘా ఏర్పాటు చేశారు. అయితే, విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నించిన బూనేటి చాణక్య అనే వ్యక్తిని ఇటీవల చెన్నై విమానాశ్రయంలో అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.

**నిధుల మళ్లింపులో కిరణ్‌కుమార్‌రెడ్డి**

తిరుపతికి చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి.. రాజ్ కెసిరెడ్డికి ప్రధాన అనుచరుడిగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఐఐటీ ఖరగ్‌పూర్‌లో చదువుకున్న ఆయన ఏకంగా ఎనిమిది డొల్ల కంపెనీలను సృష్టించి వాటికి డైరెక్టర్‌గా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి. ఈ కంపెనీల ద్వారా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని విదేశాలకు తరలించడంలో కిరణ్‌కుమార్‌రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు దర్యాప్తులో తేలింది. టెక్కార్ ఇన్నోవేషన్స్, ఎయిర్‌ఆర్క్ స్పేస్ టెక్నాలజీస్, టెక్సి స్మార్ట్ మొబిలిటీ వంటివి ఏర్పాటు చేసిన కొన్ని డొల్ల కంపెనీలుగా అధికారులు గుర్తించారు.

**ముడుపుల వసూళ్లలో సైఫ్ అహ్మద్**

శ్రీకాళహస్తికి చెందిన సైఫ్ అహ్మద్.. రాజ్ కెసిరెడ్డి ఆదేశాల మేరకు డిస్టిలరీల నుంచి ముడుపులు వసూలు చేసి, వాటిని భద్రపరచడంలో కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. బెవరేజెస్ కార్పొరేషన్ ద్వారా ఆర్డర్లు, అమ్మకాల వివరాలు, ఏ కంపెనీ నుంచి ఎంత మొత్తం రావాలనే లెక్కలన్నీ ఆయన వద్దే ఉండేవని తెలుస్తోంది. షై పిజియాన్ డిజిటల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే డొల్ల కంపెనీకి సైఫ్ అహ్మద్ డైరెక్టర్‌గా ఉన్నాడు.

**ఆర్థిక వ్యవహారాల్లో చాణక్య**

హైదరాబాద్‌కు చెందిన బూనేటి చాణక్య.. రాజ్ కెసిరెడ్డి ముఠా ఆర్థిక కార్యకలాపాలన్నింటినీ పర్యవేక్షించినట్లు ఆరోపణలున్నాయి. అక్రమ నగదు వసూళ్లలో ఇతను కూడా కీలక పాత్రధారి అని, ఆస్టన్ హోల్డింగ్స్ ఎల్‌ఎల్‌పీ, వైట్ షార్క్ బ్రూ ప్రైవేట్ లిమిటెడ్ వంటి డొల్ల కంపెనీలతో ఇతనికి సంబంధాలున్నట్లు అధికారులు చెబుతున్నారు.

**ఇతర కీలక వ్యక్తులు**

సికింద్రాబాద్‌కు చెందిన పురుషోత్తం వరుణ్‌కుమార్.. లీలా డిస్టిలరీస్ ఆంధ్రప్రదేశ్ హెడ్‌గా వ్యవహరిస్తూ, సబ్‌లీజులు, ఉత్పత్తి, బ్యాంకు లావాదేవీలు చూసుకున్నట్లు తెలుస్తోంది. బొల్లారం శివకుమార్, అదాన్ డిస్టిలరీ డైరెక్టర్‌గా ఉంటూ సొంత మద్యం బ్రాండ్ల ద్వారా భారీగా అమ్మకాలు జరిపి, ముడుపులు పంపిణీ చేసినట్లు సమాచారం. వైట్ డీర్ స్పిరిట్స్ డిస్టిలరీస్ ఎల్‌ఎల్‌పీ, అదాన్ డిస్టిలరీ ప్రైవేట్ లిమిటెడ్ వంటి కంపెనీలతో ఇతనికి సంబంధాలున్నాయి. ఇక, రాజ్ కెసిరెడ్డి తోడల్లుడైన అవినాశ్ రెడ్డి (సుమిత్), మద్యం ముడుపుల సొమ్మును తరలించడంలో ప్రధాన పాత్ర పోషించినట్లు, అదాన్ డిస్టిలరీ కార్యకలాపాల్లో ప్రత్యక్ష ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలున్నాయి. గోల్డెన్ వ్యాలీ బ్రూస్ అండ్ డిస్టిలరీస్ ఎల్‌ఎల్‌పీ అనే డొల్ల కంపెనీతో ఇతనికి సంబంధం ఉన్నట్లు గుర్తించారు. ఈ మద్యం కుంభకోణంపై దర్యాప్తు కొనసాగుతోందని, పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే పట్టుకుంటామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# బీహార్‌లో పెద్ద కలలు కంటున్న ప్రశాంత్ కిషోర్ !



రాజకీయ వ్యూహకర్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిషోర్ బీహార్ లో ప్రభావవంతమైన నాయకుడిగా ఎదుగుతున్నారు. ఇటీవల ఉపఎన్నికల్లో పోటీ చేసిన ఆయన పార్టీ అభ్యర్థులు మూడో స్థానంలో నిలిచారు. ఊహించనంతగా ఓట్లు సాధించలేకపోయినా%ా% ప్రశాంత్ కిషోర్ ను ప్రజలు గుర్తిస్తున్నారన్నదానికి ఆ ఎన్నికల ఫలితాలు ఓ సంకేతంగా మారాయి. దాంతో ఆయన మరింత దూకుడుగా తన వ్యూహాలు అమలు చేస్తున్నారు.

**సీఎం పదవి కోసం కాదు.. బీహార్ అభివృద్ధి కోసం !**

ప్రశాంత్ కిషోర్ జన సురాజ్ అనే సంస్థను పెట్టి ఆ తర్వాత రాజకీయ పార్టీగా మార్చారు. కొన్ని రోజులు పాదయాత్ర చేశారు కానీ.. మధ్యలో ఆపేశారు. ఇప్పుడు రాజకీయాలు చేస్తున్నారు. తాను ముఖ్యమంత్రి పదవి కోసం రాజకీయాలు చేస్తున్నానని వస్తున్న విమర్శలపై ఆయన రాజకీయ పద్ధతిలోనే స్పందిస్తున్నారు. తాను పది మంది ముఖ్యమంత్రులు అయ్యేందుకు సహకరించానని .. పదవి కోసం తాను రాజ్ల నుకీయం చేయడం లేదన్నారు. బీహార్ కోసమే తాను రాజకీయం చేస్తున్నానని చెప్పుకొస్తున్నారు.

**హర్యానా, పంజాబ్ ల నుంచి బీహార్‌కు వలస వచ్చేలా అభివృద్ధి !**

బీహార్ చాలా వెనుకబడిపోయిందని అందరికీ తెలిసిన విషయమే. అక్కడి యువత పనుల కోసం.. ఉపాధికోసం పంజాబ్, హర్యానాతో పాటు ఉత్తరాది రాష్ట్రాలకు.. ఇంకా చెప్పాలంటే దక్షిణాదికీ వెళ్తుంటారు. వీటన్నింటినీ ఆగిపోయేలా చేసి.. పంజాబ్, హర్యానాలా నుంచే బీహార్ కు వచ్చేలా చేయడమే తన లక్ష్యమని అంటున్నారు. ప్రశాంత్ కిషోర్ పొలిటికల్ మోడల్ ఎలాంటిదో కానీ ఆయన మాత్రం.. అందరూ బాగుపడుతున్నారు.. మనం మాత్రం బాగుపడవద్దా అని అనుకునే బీహార్ యువతలో ఆశలు రేకెత్తించేందుకు గట్టి ప్రయత్నం చేస్తున్నారు.

**ఇప్పటికీ ప్రధాన పోటీదారుగా మారలేకపోయిన ప్రశాంత్ కిషోర్**

ప్రస్తుతం బీహార్ లో ఆర్జేడీతో కూటమి, బీజేపీ, జేడీయూ కూటమి కలిసి పోటీ చేస్తున్నాయి. మూడో పక్షంగా ప్రశాంత్ కిషోర్ ఉన్నారు. అయితే ప్రజలంతా ఆయన వైపు తిరిగేలా చేసుకోవడంలో విఫలమయ్యారు. అభివృద్ధి కాంక్షించేవారిని ఆయన ఆకట్టుకున్నారు. కానీ బీహార్ రాజకీయం అంతా కుల సమీకరణాల మీదనే ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో ఆయన వెనుకబడి ఉన్నారు. కుల, మతాలకు అతీతంగా.. బీహార్ అభివృద్ధి అనే అంశంతో ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు.

# పాకిస్తాన్ ముక్కలు: బలూచిస్తానే కాదు.. సింధూవేశ కూడా !




పాకిస్తాన్ లో మరో ప్రాంతంలో వేర్పాటు వాదం ప్రారంభమైంది. సింధ్ ప్రాంత ప్రజలంతా తమను సింధూవేశ్ గా గుర్తించాలని ప్రత్యేక దేశంగా చేయాలన్న ఉద్యమాన్ని ప్రారంభించాలని అనుకుంటున్నారు. సింధ్ రాష్ట్రంలో హోంమంత్రి ఇంటికి ప్రజలు నిప్పు పెట్టారు. ఆ రాష్ట్రంలో ఓ స్కూల్ బస్సుపై డ్రోన్ దాడి జరిగింది. పిల్లలు చనిపోయారు. దీంతో ప్రజల్లో అలజడి రేగింది. పనికి మాలిన ప్రభుత్వం అని.. విరుచుకుపడుతూ ప్రజలు హోంమంత్రి ఇంటికి నిప్పు పెట్టారు. ఈ గొడవలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి.

**నీటి కొరతతో పాక్ ప్రజల్లో అసహనం**

భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. దీంతో నీటి కొరత పెరిగిపోయి.. పాకిస్తాన్ ప్రజల్లో అసహనం పెరుగుతోంది. సింధ్ ప్రాంతంలో అంతర్గత సంక్షోభం పెరిగిపోయింది. నీటి కొరత కారణంగా సింధ్‌లోని ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారు. ఈ నిరసనలు కొన్ని చోట్ల హింసాత్మకంగా మారాయి, ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల ఇళ్లపై దాడులు జరిగాయి. ఈ కోపానికి తోడు పాకిస్తాన్ పెంచి పోషించిన ఉగ్రవాద దాడులు కూడా సమస్యగా మారాయి. నిరసనకారులు పాకిస్తాన్ పోలీసులపై కాల్పులు కూడా జరిపారు.

**సింధువేశ్ దేశం కోసం ఉద్యమం!**

సింధ్ ప్రాంతంలో "సింధుదేశ్" ఉద్యమం ఊపందుకుంటోంది. సింధ్‌ను పాకిస్తాన్ నుండి వేరు చేసి స్వతంత్ర దేశంగా ప్రకటించాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. నీటి కొరత, ఆర్థిక అసమానతలు, మరియు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వంటి అంశాలు ఈ ఉద్యమానికి ఊతం ఇస్తున్నాయి. ఇప్పటికే బలూచిస్తాన్ ప్రాంతం కూడా ప్రత్యేక దేశంగా ప్రకటించుకుంది. అక్కడికి పాకిస్తాన్ సైన్యం చేరుకోలేకపోతోంది. ఇప్పుడు సింధ్‌లోని అసంతృప్తి పాకిస్తాన్‌లో అంతర్యుద్ధ లాంటి పరిస్థితులకు దారితీస్తోంది.

**కంట్రోల్ చేయలేకపోతున్న పాక్ ప్రభుత్వం**

పాకిస్తాన్ ప్రభుత్వం ఈ అల్లర్లను అదుపు చేయడానికి పోలీసు బలగాలను మోహరిస్తోంది, కానీ నిరసనకారుల ఆగ్రహం తగ్గడం లేదు. సింధ్‌లోని ప్రజలు ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ వివక్ష అన్ని ప్రాంతాలపై ఉండటంతో నిరసనలు పెరుగుతున్నాయి. అంతర్యుద్ధం దిశగా సాగుతున్నాయి. కొన్ని రోజులకు పాకిస్తాన్ ముక్కలుగా మారి.. ఎవరి దగ్గర ఆయుధాలు ఉంటే వారే తమ ప్రాంతానికి పాలకులమని ప్రకటించుకునే పరిస్థితివచ్చినా ఆశ్చర్యం లేదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ**

**భక్తులకు అన్నదానం చేసిన శ్యామల సిద్ధప్ప**



శ్రీరామ భక్త హనుమాన్ జయంతిని పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం నందిగామ మండలం చంద్రయన్ గూడ గ్రామానికి చెందిన శ్యామల సిద్ధప్ప కుటుంబ సభ్యులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన శ్యామల సిద్ధప్ప కు దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పట్టణానికి చెందిన జీనికుంట ప్రభు గౌడ్ నాలుగు సీలింగ్ ఫ్యాన్ లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, మంచిరేవుల అశోక్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బీసీ సేన మండల కార్యవర్గం ఏర్పాటు

**నియోజకవర్గ అధ్యక్షులుకత్తి చంద్రశేఖరప్పఆధ్వర్యంలో కమిటీల ఏర్పాటు**

**ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ**

సామాజిక వర్గాలను విభజిస్తూ నాయకులు వారి పబ్బం గడుపుకుంటున్నారనీ బిసి సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణయ్య అన్నారు. చౌదర్ గూడా గ్రామ కమిటీ అధ్యక్షులుగా పి. రాజు ఎన్నుకోవడం జరిగింది. బర్కకృష్ణ మాట్లాడుతూ మన బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగక పోవడానికి కారణం సామాజిక వర్గాలను విభజిస్తూ నాయకులు వారి పబ్బం గడుపుకుంటున్నారు. ఓట్లు బీసీలవి సీట్లు అగ్రవర్ణాలవి బీసీ వర్గాలలో ఆర్థిక అసమానతలు ఉండడం వల్లనే బీసీలు ఎదగలేక పోతున్నారు అని ఆవేదన వెల్లుబుచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ జిల్లా నాయకులు సదర్ శ్రీనివాస్ యాదవ్ జిల్లా యువజన అధ్యక్షులు దేశామోని శివ నియోజకవర్గ అధ్యక్షులు కత్తి శేకరప్ప ప్రధాన కార్యదర్శి భూశమ్ నరేష్ నియోజకవర్గ అధ్యక్షురాలు బాస వరలక్ష్మి నియోజకవర్గ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ యువజన అధ్యక్షుడు పాలాది శ్రీను కార్యవర్గ సభ్యులు చెన్న బాలరాజ్ ప్యాట శ్రీకాంత్ మండల అధ్యక్షులు ఫరూకనగర్ మేకల వెంకటేష్ జిల్లేడు చౌదర్ గూడా మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ ఫరక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ ప్రవంతి షాద్ నగర్ టౌన్ అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్ నందిగామ నర్సింలు మరియు చౌదరిగూడ గ్రామ ప్రజలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీశ్ కీలక మంతనాలు!

**ఎర్రవల్లిలో కేసీఆర్‌తో భేటీ అయిన మాజీ మంత్రి హరీశ్ రావు**

**కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యత**


**15 రోజుల్లో విచారణకు రావాలని కమిషన్ ఆదేశం**




బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశమయ్యారు. హరీశ్ రావు ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నుంచి నోటీసులు అందిన నేపథ్యంలో వీరిద్దరి మధ్య జరిగిన ఈ సమావేశానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు అంశాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవల కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు, ప్రస్తుతం బీజేపీ ఎంపీగా ఉన్న అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులు పంపింది. నోటీసులు అందుకున్న 15 రోజుల్లోగా కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని అందులో స్పష్టం చేశారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నాణ్యత, నిర్మాణంలో లోపాలు తదితర అంశాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ లోతుగా విచారణ జరుపుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. ఆ ప్రభుత్వంలో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించగా, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా వ్యవహరించారు. ఈ క్రమంలోనే వీరికి కమిషన్ నోటీసులు జారీ చేసింది.

# పాక్‌లో దాక్కున్నా సరే ఉగ్రవాదులను వదిలిపెట్టబోమన్న జైశంకర్


- **ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని వెల్లడి**
- **కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని స్పష్టం చేసిన మంత్రి**
- **ట్రంప్ మాటలు పట్టించుకోబోమని వివరణ**
- **కశ్మీర్‌పై చర్చల్లేవ్.. అది భారత్‌లో అంతర్భాగమని తేల్చిచెప్పిన జైశంకర్**




ఉగ్రవాదంపై భారత్ పోరు కొనసాగుతుందని, ఉగ్రవాదులు పాకిస్థాన్ లో దాక్కున్నా వదిలిపెట్టబోమని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ పూర్తి కాలేదని, ప్రస్తుతం నిద్రాణ స్థితిలో ఉందని వివరించారు. ప్రస్తుతం నెదర్లాండ్ లో పర్యటిస్తున్న జైశంకర్ అక్కడి మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. సైనిక ఘర్షణ తర్వాత పాక్ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రతిపాదించిందని చెప్పారు. దీనిపై ద్వైపాక్షిక చర్చల తర్వాత కాల్పుల విరమణకు భారత్ అంగీకరించిందని వివరించారు. ఈ విషయంలో అమెరికా సహా ఎవరి మధ్యవర్తిత్వం లేదని స్పష్టం చేశారు. భారత్, పాకిస్థాన్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం తన ఘనతేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచారం చేసుకుంటున్న విషయం తెలిసిందే. దీనిపైనా మంత్రి జైశంకర్ స్పష్టత ఇచ్చారు. కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర ఏమీ లేదని తేల్చి చెప్పారు. ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక విధానంగా ప్రోత్సహించడంపై భారత్ ఎప్పటినుంచో ఆందోళన వ్యక్తం చేస్తోందని, అలాంటి చర్యలకు తగిన రీతిలో బదులిచ్చే హక్కు భారత్‌కు ఉందని జైశంకర్ నొక్కి చెప్పారు. "ఆపరేషన్ సిందూర్ ను వ్యూహాత్మకంగానే కొనసాగిస్తున్నాం. ఏప్రిల్ 22 నాటి ఘటనలు పునరావృతమైతే, కచ్చితంగా ప్రతిస్పందన ఉంటుందని చెప్పడానికే ఈ ఆపరేషన్. ఉగ్రవాదులు పాకిస్థాన్‌లో ఉన్నా సరే, వారిని అక్కడే మట్టుబెడతాం" అని జైశంకర్ హెచ్చరించారు. అయితే, ఆపరేషన్ సూత్రప్రాయంగా కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం సైనిక చర్యలు లేవని, ఇరుపక్షాల మధ్య కాల్పుల విరమణ అమల్లో ఉందని ఆయన స్పష్టం చేశారు. మే 10న పాకిస్థాన్ సైన్యం హాట్‌లైన్ ద్వారా కాల్పుల విరమణకు సిద్ధమని సందేశం పంపిందని, దానికి తాము సానుకూలంగా స్పందించామని జైశంకర్ వెల్లడించారు. అమెరికా సహా ఇతర దేశాలు ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ, కాల్పుల విరమణ ఒప్పందం కేవలం న్యూఢిల్లీ, ఇస్లామాబాద్ మధ్యే జరిగిందని పునరుద్ఘాటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం వహించారన్న వాదనలను ఆయన కొట్టిపారేశారు. కశ్మీర్ విషయంలో భారత్ వైఖరి చాలా స్పష్టంగా ఉందని, అది భారత్‌లో అంతర్భాగమని, తమ భూభాగాన్ని వదులుకునే ప్రసక్తి లేదని జైశంకర్ తేల్చిచెప్పారు. "1947-48 నుంచి పాకిస్థాన్ ఆక్రమించుకున్న కశ్మీర్ భాగాన్ని ఎప్పుడు ఖాళీ చేస్తారో వారితో చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం" అని ఆయన అన్నారు. నియంత్రణ రేఖ లేదా జమ్మూకశ్మీర్ పాలనా నిర్మాణాలపై చర్చించేది లేదని కేంద్ర మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. ఎస్ఐబీ మాజీ చీఫ్‌కు కోర్టు అల్టిమేటం

- **జూన్ 20 లోపు హాజరుకావాలని హైదరాబాద్ కోర్టు ఆదేశం**
- **లేకుంటే 'ప్రొక్లెయిమ్డ్ అఫెండర్'గా ప్రకటిస్తామని హెచ్చరిక**
- **మరో నిందితుడు శ్రవణ్ కుమార్ కస్టడీ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్**
- **శ్రవణ్ కుమార్‌పై రూ.6.58 కోట్ల మోసం కేసు కూడా నమోదు**




హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్‌రావుకు నాంపల్లిలోని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. జూన్ 20వ తేదీలోగా కోర్టు ముందు హాజరుకావాలని స్పష్టం చేసింది. గడువులోగా ప్రభాకర్ రావు కోర్టు ముందు హాజరుకాని పక్షంలో ఆయనను 'ప్రొక్లెయిమ్డ్ అఫెండర్' (ప్రకటిత నేరస్థుడు)గా పరిగణిస్తామని కోర్టు హెచ్చరించింది. ఈ ఏడాది జనవరిలోనే ప్రభాకర్‌రావుతో పాటు మరో నిందితుడు ఎ. శ్రవణ్ కుమార్‌రావును ప్రొక్లెయిమ్డ్ అఫెండర్లుగా ప్రకటించే ప్రక్రియను ప్రారంభించేందుకు అనుమతించాలని కోరుతూ హైదరాబాద్ పోలీసులు నాంపల్లి కోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. వీరిద్దరూ విదేశాలకు పారిపోయారని, అధికారిక నోటీసులను పట్టించుకోకుండా అరెస్టు నుంచి తప్పించుకు తిరుగుతున్నారని పోలీసులు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శ్రవణ్ కుమార్‌రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనను అరెస్టు చేయరనే షరతుపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ముందు హాజరయ్యేందుకు శ్రవణ్‌కుమార్ అంగీకరించారు. ప్రభాకర్‌రావు విషయంలో మాత్రం ప్రొక్లమేషన్ ప్రక్రియను కొనసాగించేందుకు నాంపల్లి కోర్టు పోలీసులకు అనుమతినిచ్చింది. ఇందులో భాగంగానే, ప్రభాకర్‌రావు స్వచ్ఛందంగా హాజరయ్యేందుకు జూన్ 20ని తుది గడువుగా నిర్దేశించింది. ఒకవేళ ఆయన ఈ ఆదేశాలను పాటించడంలో విఫలమైతే, అభియోగాలు నమోదు చేసిన 90 రోజుల తర్వాత ఆయన గైర్హాజరీలోనే విచారణ జరిపే అవకాశం ఉందని కోర్టు తెలిపింది.

### శ్రవణ్ కుమార్ కస్టడీ పిటిషన్‌పై ఉత్కంఠ

మరోవైపు, ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్ కుమార్‌రావుపై మరో మోసం కేసు కూడా నమోదైంది. ఐరన్ ఓర్ కొనుగోలు పేరిట అఖండ్ ఇన్‌ఫ్రాటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థను శ్రవణ్ కుమార్, ఆయన అనుచరులు రూ.6.58 కోట్లకు పైగా మోసం చేశారని ఆ సంస్థ డైరెక్టర్ ఆకర్ష్ కృష్ణ ఫిర్యాదు చేశారు. ఈ చీటింగ్ కేసుకు సంబంధించి శ్రవణ్ కుమార్‌ను ఏడు రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు తన ఉత్తర్వులను రిజర్వ్ చేసింది. ఈ కేసులో శ్రవణ్ కుమార్‌ను విచారించేందుకు కస్టడీ అవసరమని పోలీసులు కోరారు.


## నా నరాల్లో రక్తం కాదు సిందూరం మరుగుతోంది : ప్రధాని మోదీ

**22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల పనిపట్టామని వెల్లడి**

**పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామన్న ప్రధాని**

**సిందూరం తూటాగా మారితే ఏమవుతుందో చూపించామని వెల్లడి**

**రాజస్థాన్‌లోని బికనీర్ లో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు**




పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. రాజస్థాన్‌లోని బికనీర్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను కేవలం 22 నిమిషాల్లోనే ధ్వంసం చేశామని తెలిపారు. "ఏప్రిల్ 22 నాటి దాడికి ప్రతిస్పందనగా మే 7న చేపట్టిన ఆపరేషన్‌లో ఉగ్రవాదులకు చెందిన 9 అతిపెద్ద స్థావరాలను 22 నిమిషాల్లో ధ్వంసం చేశాం. సిందూరం తుపాకీ మందుగా మారితే ఏం జరుగుతుందో శత్రువులకు చూపించాం" అని ప్రధాని మోదీ చెప్పారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారని, ఈ ప్రతీకార చర్యలో జైషే మహమ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద సంస్థలకు చెందిన సుమారు 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయని ఆయన పేర్కొన్నారు.

## కారు వెనుక నక్కి సల్మాన్ ఖాన్ ఇంట్లోకి దూరే యత్నం.. వ్యక్తి అరెస్టు

**సల్మాన్ ఖాన్ గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లోకి చొరబాటు యత్నం**

**ఛత్తీస్‌గఢ్‌కు చెందిన జితేంద్ర కుమార్ సింగ్‌గా గుర్తింపు**

**సల్మాన్‌ను కలవాలనే ఉద్దేశంతోనే వచ్చానన్న నిందితుడు**

**కారు వెనక దాక్కుని అపార్ట్‌మెంట్‌లోకి వెళ్లే ప్రయత్నం**

**అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, పోలీసులకు అప్పగింత**

**నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన పోలీసులు**




బాలీవుడ్ ప్రముఖ నటుడు సల్మాన్ ఖాన్ నివాసంలో మరోసారి భద్రతా వైఫల్యం చర్చనీయాంశమైంది. సల్మాన్ ఖాన్‌ను కలవాలనే కారణంతో ఓ వ్యక్తి ఆయన ఉంటున్న గెలాక్సీ అపార్ట్‌మెంట్స్‌లోకి చొరబడ్డాడు. ఈ ఘటన రెండు రోజుల క్రితం జరగ్గా, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిందితుడిని జితేంద్ర కుమార్ సింగ్‌గా గుర్తించిన పోలీసులు, అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ నెల 20వ తేదీ ఉదయం సుమారు 10 గంటల సమయంలో జితేంద్ర కుమార్ సింగ్, సల్మాన్ ఖాన్ ఇంటి పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతుండటాన్ని భద్రతా సిబ్బంది గమనించారు. అతడిని అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించగా, ఆగ్రహంతో తన వద్ద ఉన్న ఫోన్‌ను విసిరేశాడు. అదే రోజు సాయంత్రం మళ్లీ సల్మాన్ ఇంటి వద్ద ప్రత్యక్షమయ్యాడు. ఈసారి గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లోకి వెళుతున్న మరో నివాసితుడి కారు వెనుక నక్కి, లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించాడు. అయితే, అప్రమత్తంగా ఉన్న భద్రతా సిబ్బంది అతడిని వెంటనే అడ్డుకుని, బాంద్రా పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని జితేంద్రను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో తాను ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చానని, సల్మాన్ ఖాన్‌ను కలవడం కోసమే ఇలా చేశానని జితేంద్ర చెప్పినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తనను కలవడానికి అనుమతించకపోవడంతోనే కారు వెనుక దాక్కుని లోపలికి వెళ్లే ప్రయత్నం చేశానని అంగీకరించాడు. నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## వైభవంగా జరిగిన అభిషేక, తమలపాకుల సహస్రనామ అర్చన



ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి యొక్క అభిషేకం అర్చన అత్యంత వైభవంగా జరిగింది విశేషమైన పూజలో గ్రామస్తులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసినారు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు భోజన తాంబూలాలూ స్వీకరించినారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# అంబేద్కర్ పెట్టిన భిక్షతో దేశాభివృద్ధి

**సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి**

**నర్సప్ప గూడలో ఘనంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం**

**అంబేద్కర్ ఆశయాలను బతికించుకుందాం**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు**


**జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో రజంగా పుస్తక ప్రదర్శన, పాదయాత్ర**

**గ్రామంలో పెద్ద ఎత్తున తరలివచ్చిన జనం**

**ఎమ్మెల్యే శంకర్ నియోజకవర్గం నెంబర్ వన్..!**

**ఎమ్మెల్యే శంకర్ ను అభినందించిన సిడబ్ల్యుసి నేత వంశీచంద్ రెడ్డి**





అంబేద్కర్ పెట్టిన భిక్షతో నేడు దేశం అభివృద్ధి చెందుతుందని అంబేద్కర్ రాజ్యాంగం లేకపోతే ఈ సమాజంలో ఎన్నో దుష్పరిణామాలు ఉండేవని సి డబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం నర్సప్పగూడలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సిడబ్ల్యుసి నేత వంశీ చంద్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు నరసప్ప గూడ గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడబ్ల్యుసి నాయకులు వంశీచంద్ రెడ్డి కార్యక్రమంలో ప్రసంగిస్తూ.. అనడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో నేడు ప్రజలు సమానత్వ ఫలాలను అందుకుంటున్నారని గుర్తు చేశారు. రాజ్యాంగమే లేకపోతే ఎన్నో దుష్పరిణామాలు జరిగేవని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం పుణ్యమా అని బడుగు బలహీన నిరుపేదలు అన్ని వర్గాల వారు సంఘంలో ఒక గొప్ప గుర్తింపు పొందుతున్నారని అన్నారు. ఆర్థిక రాజకీయ సామాజిక అనేక రంగాలలో సమాన ప్రతిఫలాలు అందుతున్నాయని అన్నారు. అట్టడుగు వర్గాలు బడుగు బలహీన వర్గాలు నేడు రాష్ట్రపతి గవర్నర్ ముఖ్యమంత్రి ప్రధానమంత్రులు అత్యున్నత పదవులు పొందుతున్నారంటే రాజ్యాంగం గొప్పతనం అని వంశీ రెడ్డి వివరించారు. ఈ దేశంలో మహాత్మా గాంధీని దేశ ప్రజలు దేవుడిలా కొలుస్తారని, అదేవిధంగా బిజెపి పార్టీ మాత్రం గాంధీని చంపిన గాడ్సేను దేవుడిలా కొలుస్తారని విమర్శించారు. దయ్యాలను దేవుళ్ళ కొలుస్తున్న బిజెపి, దేశ స్వాతంత్రం కోసం పనిచేసిన మహనీయులను దేవుళ్ళలా కాంగ్రెస్ పార్టీ కొలుస్తుందని ఈ సందర్భంగా వంశీచంద్ర రెడ్డి అన్నారు.

**జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే నంబర్ వన్**

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఎండనక వాననక పాదయాత్ర చేశారని ఆయన చూపిన మార్గంలో నేడు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయని వంశీ రెడ్డి అన్నారు. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని గుర్తించిన రాహుల్ గాంధీ సమాజాన్ని దేశాన్ని రక్షించేందుకు కంకణం కట్టుకున్నారని అందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంచేపట్టి గ్రామ గ్రామాన ప్రచారం చేస్తున్నారని అన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలు రాష్ట్రస్థాయిలోనే ఈ నియోజకవర్గ నంబర్ వన్ గా నిలిచిందని ఎమ్మెల్యే శంకర్ కూడా నెంబర్ వన్ ఎమ్మెల్యేగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అభినందించారు.

**అంబేద్కర్ ఆశయాలను బతికించుకుందాం**

రాజ్యాంగాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్న బిజెపి సర్కార్ చర్యలను గ్రామ గ్రామాన చైతన్య పరుస్తూ ప్రజా మద్దతు కూడగడుతూ రాజ్యాంగాన్ని బలోపేతం చేసే దిశగా బతికించుకుందామని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రజలకు సూచించారు. ఒక గ్రామానికి బస్సు రోడ్లు కనీస సౌకర్యాలు ఎలా అవసరమో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కూడా అంతే అవసరమని దానిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలు అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి, వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహులు, నేతలు కృష్ణ యాదవ్, రవీందర్, రఘు నాయక్, ఇబ్రహీం, శ్రీను నాయక్, వెంకట్ రాం రెడ్డి,అందే మోహన్ ముదిరాజ్,పులి మామిడి రాజేష్ గౌడ్,ఖదీర్, శ్రీకాంత్ రెడ్డి,సుదర్శన్ గౌడ్,వీరశం, రాజు,కృష్ణ రెడ్డి,హరినాడ్ రెడ్డి, జగదీశ్వరప్ప, బాలరాజు గౌడ్, సురేష్ రెడ్డి,కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ,చంద్ర పాల్ రెడ్డి, రాం రెడ్డి, నవీన్, మల్లేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్, శంకరయ్య గౌడ్,శ్రీధర్ రెడ్డి, నర్సింలు గౌడ్, విగ్నేష్ రెడ్డి రవీందర్ గౌడ్, అంజి యాదవ్, తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీను,సీతారాం, అన్వర్, శ్రీహరి గౌడ్, కొప్పునూరి ప్రవణ్,శ్రీశైలం, యదయ్య, తదితరులు పాల్గొన్నారు.




## వెలిజర్లలో వీధి కుక్కల దాడి...తీవ్ర గాయాల పాలైన ప్రణయ్

**శునకాల బెడద నుండి రక్షించండి సారు**



వెలిజర్ల గ్రామంలో వీధి కుక్కల సమస్య భయంకర స్థాయికి చేరుకుంది. సుమారు 200కి పైగా శునకాలు గ్రామం నలుమూలలలో సంచరిస్తూ ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. గురువారం ఉదయం ఆటోచౌరస్తా వద్ద ప్రణయ్ అనే యువకుడిపై ఈ శునకాలు గుంపుగా దాడి చేయడంతో అతడి కాలు తీవ్రంగా గాయపడింది. నాలుగు కుట్లు వేసేంత గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు తాళలేకపోయారు. ఈ ఘటన అనంతరం గ్రామంలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. రోజూ ఎవరో ఒకరు వీధి కుక్కల దాడికి గురవుతున్నారు. చిన్న పిల్లలు బయటకు రావడానికి భయపడుతున్నారు. వృద్ధులు, మహిళలు కూడా రాత్రివేళల్లో ఇళ్ల బయటకు రావాలంటే భయభ్రాంతులకు లోనవుతున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ...ప్రతి వీధిలోనూ కనీసం పది కుక్కలన్నీ ఉన్నాయి. కొన్ని మేకలపైకి, కొన్ని బైక్‌పై వెళ్తున్నవారిపై దాడులు చేస్తున్నాయి. ఇక మనుషులపై దాడులు తారాస్థాయికి చేరాయి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సభ్యుల సహకారంతో వీధి కుక్కల నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. వీధి కుక్కలకు టీకాలు వేయడం, స్టెరిలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం, అవసరమైతే వాటిని జంతు సంరక్షణ కేంద్రాలకు తరలించడం వంటి చర్యలు తక్షణమే చేపట్టాలని కోరుతున్నారు. కుక్కల దాడులు కేవలం గాయాలతోనే ముగియవు . రేబీస్ వంటి ప్రాణాంతక వ్యాధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా నిర్లక్ష్యంగా వదిలేస్తే, రేపు మరింత పెద్ద ప్రమాదం జరగొచ్చని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. వీధి కుక్కల నియంత్రణపై చర్యలు తీసుకొని ప్రజలకు భద్రత కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు..

---

## కాంగ్రెస్ హస్తం - రైతుల నేస్తం

**జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి**

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో రేగడి చిలకమర్రి గ్రామంలో తీరిన లోవోల్టేజ్ సమస్య లో వోల్టేజ్ బాధపడుతున్న రైతుల సమస్యని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి రైతుల సమస్యను వెంటనే యుద్ధ ప్రాతిపదికగా తీర్చాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందనీ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి అన్నారు. దీనిలో భాగంగా ఈరోజు గ్రామానికి చెందిన ధనసరి పోచయ్య పొలంలో ట్రాన్స్ఫార్మర్ బిగించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ రైతులు గౌరవ శాసనసభ్యులు శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, నాయకులు రైతులు రవీందర్ రెడ్డి అంజిరెడ్డి శ్రీనివాస్ బాల్రెడ్డి రమేష్ శివకుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి మహేందర్ అనంతయ్య శాంతయ్య కృష్ణయ్య నరసింహులు గిరయ్య నర్సింలు మల్లయ్య పోశయ్య తదితరులు పాల్గొన్నారు..



## పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**నందిగామ మండలం అంకిరెడ్డి గూడలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ**



ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం అంకిరెడ్డి గూడ గ్రామంలో గురువారం పేద ప్రజలకు మంజూరైన ఇందిరమ్మ గృహాల భూమి పూజ కార్యక్రమాలకు హాజరై పలు ఇండ్లకు ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహా యాదవ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన భూమి పూజ కార్యక్రమాలకు కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాలను ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. షాద్ నగర్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి, వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహులు, నేతలు కృష్ణ యాదవ్, రవీందర్, రఘు నాయక్, ఇబ్రహీం, శ్రీను నాయక్, వెంకట్ రాం రెడ్డి,అందే మోహన్ ముదిరాజ్,పులి మామిడి రాజేష్ గౌడ్,ఖదీర్, శ్రీకాంత్ రెడ్డి,సుదర్శన్ గౌడ్, వీరశం, రాజు,కృష్ణ రెడ్డి,హరినాడ్ రెడ్డి, జగదీశ్వరప్ప, బాలరాజు గౌడ్, సురేష్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్ర పాల్ రెడ్డి, రాంరెడ్డి,నవీన్, మల్లేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్, శంకరయ్య గౌడ్, శ్రీధర్ రెడ్డి,నర్సింలు గౌడ్, విగ్నేష్ రెడ్డి రవీందర్ గౌడ్, అంజి యాదవ్, తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీను,సీతారాం, అన్వర్, శ్రీహరి గౌడ్, కొప్పునూరి ప్రవణ్,శ్రీశైలం, యదయ్య, తదితరులు పాల్గొన్నారు.



---

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు

**సీఎస్కే విల్లాస ఏకగ్రీవ నూతన కమిటీకి ప్రత్యేక శుభాకాంక్షలు**

**బిజెపి పట్టణ అధ్యక్షుడు కొరమోని హరి భూషణ్ పటేల్**



సీఎస్కే కాలనీ అధ్యక్షులు బంటారం మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన శ్రద్ధాభివందన కార్యక్రమంలో షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ను సన్మానించిన కమిటీకి మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని షాద్ నగర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కురముని హరి భూషణ్ పటేల్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బంటారం మహేష్ గౌడ్ నాయకత్వంలోని నూతన కమిటీకి అభినందనలు తెలుపుతూ, కాలనీ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం మాకు ఎంతో ఆనందం కలిగించింది. పరిగి రోడ్డునుంచి సీఎస్కే రోడ్డుకు రూ. 5 కోట్లు మంజూరు చేయడం అభివృద్ధి దిశగా చేపట్టిన గొప్ప చర్యగా మేము అభినందిస్తున్నాం. కాలనీవాసులందరూ ఏకతాటిపై చేరి అభివృద్ధి పథంలో కలిసి నడవాలని చేసిన పిలుపు అత్యంత స్ఫూర్తిదాయకం మీ సందేశాన్ని గౌరవంగా స్వీకరించి, అందరం కలిసికట్టుగా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని, గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసాడు. అధ్యక్షులు బంటారం మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని రాజకీయాలకతీతంగా నడుపుతూ, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు తీసుకెళ్తున్న మీ విధానం అభినందనీయం. "అధ్యక్షులు బంటారం మహేష్ గౌడ్ కమిటీ షాద్ నగర్ పట్టణంలోని అన్ని కాలనీలకు ఆదర్శప్రాయంగా నిలవాలని ఆశిస్తూ, నూతన కమిటీ సభ్యులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు కోరమోని హరి భూషణ్ పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# రోడ్డు ఆక్రమణపై మున్సిపల్ శాఖ సీరియస్

**షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత ఆదేశాలతో కూల్చివేతలు**

**ప్రభుత్వ రోడ్డు కబ్జాపై మున్సిపల్ కమిషనర్ చర్యలు**

**20 ఫీట్ల కబ్జా వ్యవహారంపై మున్సిపల్ నోటీసు అనంతరం చర్యలకు శ్రీకారం**

**టీఎస్ఎం చట్టం 2019లోని సెక్షన్ 185 నిబంధనల ఉల్లంఘన ప్రకారం..**

**కాంపౌండ్ వాల్ తొలగించిన మున్సిపల్ సిబ్బంది..**



షాద్ నగర్ పట్టణంలోని న్యూ రాఘవేంద్ర కాలనీకి సంబంధించిన 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించినట్లు అధికారుల విచారణలో తేలడంతో మున్సిపల్ అధికారులు చర్యలకు పూనుకున్నారు. మున్సిపల్ కమిషనర్ సునీత ఇటీవల మూడు రోజుల్లో ఈ అక్రమ కట్టడాలు తీసివేయకపోతే మున్సిపాలిటీ చర్యలకు పూనుకుంటుందని దానికి అయ్యే ఖర్చు కూడా వసూలు చేస్తుందని అల్టిమేటం జారీ చేస్తూ నోటీసు కూడా ఇచ్చారు. మీడియాలో వచ్చిన కథనాలకు మున్సిపల్ శాఖ అధికారులు వెంటనే స్పందించారు. న్యూ రాఘవేంద్ర కాలనీకి సంబంధించిన 20 ఫీట్ల రోడ్డు వ్యవహారంలో ఆక్రమణకు పాల్పడిన పాత్లావత్ ప్రశాంత్ అనే వ్యక్తికి నోటీసులు జారీ చేశారు. మున్సిపల్ అడిగిన గడువులోగా ఆక్రమణలు తొలగించకపోతే తామే తొలగిస్తామని ప్రకటించడంతో గురువారం మున్సిపల్ టౌన్ ప్లాన్ అధికారి సందీప్ ఆధ్వర్యంలో జెసిబి యంత్రం సహాయంతో రోడ్డుకు అడ్డంగా కట్టిన కాంపౌండ్ వాల్ కులగొట్టారు. అదేవిధంగా రోడ్డుకు సంబంధించి మిగతా పనులు త్వరలోనే పూర్తి చేసి ఆక్రమణలు మొత్తం తొలగించేస్తామని తెలిపారు. మీడియాలో వచ్చిన కథనాలపై మున్సిపల్ కమిషనర్ సునీత వెంటనే స్పందిస్తూ నోటీసులు జారీ చేయడమే కాకుండా అనుకున్న గడువుకు చర్యలు కూడా తీసుకోవడం పట్ల న్యూ రాఘవేంద్ర కాలనీ స్థానికులు హర్షం ప్రకటిస్తున్నారు. ఈ రోడ్డును ఆక్రమించిన తీరుపై ఎక్కడెక్కడ ఆక్రమణలు ఉన్నాయో వాటిని తొలగించి రోడ్డును సాఫీగా ప్రజలు నడిచేందుకు వీలుగా చేయాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదు చేసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్థానికుడు కరుణాకర్ మున్సిపల్ శాఖ తీసుకున్న చర్యలను స్వాగతించారు. ఈ సందర్భంగా మీడియాకు కూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని కబ్జాలు మొత్తం తొలగించి రోడ్డును ప్రజలు వాడుకునే విధంగా సౌకర్యం కల్పించాలని కోరారు. ఇదిలా ఉండగా.. ప్రశాంత్ చూపిస్తున్న దస్తావేజులో కూడా దక్షిణం వైపు 20 ఫీట్ల రోడ్డు ఉందని అధికారులు గుర్తించారని ఇతర అంశాలను ప్రస్తావిస్తూ నోటీసు జారీ చేశారు.

### మున్సిపల్ శాఖ ఏం చెప్పింది అంటే..?

న్యూ రాఘవేంద్ర కాలనీ వైపు ఉన్న రోడ్డును ఆక్రమించి వాహనాలకు ప్రజలకు ఆ రోడ్డు గుండా వెళ్లకుండా మరి కాంపౌండ్ వాల్ నిర్మించి అడ్డుకుంటున్నారని పేర్కొంటూ మున్సిపల్ శాఖకు స్థానికులు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఈ విషయంలో మున్సిపల్ అధికారులు స్థలాన్ని తనిఖీ చేసి, మీరు ఇంటి నెంబర్ 18-188/1/%ఝ%/ఏ/1, సర్వే నంబర్లు.207/పి ప్లాట్. నం. 163/పి, 164/పి, 165/పి, 168/పి మరియు 169/పి వద్ద ఉన్న ఆస్తి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారని కనుగొన్నట్టు తాఖీదులో పేర్కొన్నారు. మరియు మీ వివరణ మరియు సంబంధిత యాజమాన్య పత్రాలను సమర్పించమని మౌఖికంగా ఆదేశించారనీ మున్సిపల్ తాఖీదులు వివరించారు. రెండవ రిఫరెన్స్ ప్రకారం యాజమాన్య పత్రాన్ని డాక్యుమెంట్ నంబర్, 2735/99 ద్వారా నమోదు చేసుకున్నారని మరియు "జాతీయ రహదారి విస్తరణ కారణంగా ప్లాట్ దిగువన ఉంది కాబట్టి మేము దానిని రోడ్డు లెవల్‌గా మార్చాలనుకుంటున్నామనీ కాంపౌండ్ వాల్ రోడ్డు లెవల్ చేయడానికి మీ అనుమతిని కోరుతూ కొన్ని కొత్త ఇటుకలను కలుపుతున్నామనీ భవిష్యత్తులో మేము ఎటువంటి కొత్త నిర్మాణాన్ని నిర్మించడం లేదని మరియు మునిసిపాలిటీ నియమాలను పాటిస్తాము" అని



పేర్కొంటూ వివరణ ఇచ్చారని తాకీదులో మున్సిపల్ అధికారులు కీలకంగా పేర్కొన్నారు. అదేవిధంగా హైకోర్టును ఆశ్ర యించారనీ ఇందులో పేర్కొన్నట్లు తాఖీదులో సూచించారు. అంతేకాకుండా, రెడ్ పిటిషన్ నెంబర్ 8641/2025లో హైకోర్టును ఆశ్రయించారనీ, తేదీ.21.03.2025న ఈ ఉపసంహరణ ఉత్తర్వును జారీ చేశారనీ కూడా ఇందులో పేర్కొనడం గమనార్హం. "ప్రతివాది సర్వే నెం.2071పి లోని ఇంటి నంబర్ 18-188 వద్ద పిటిషనర్లు నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను జోక్యం చేసుకోవద్దని ఆదేశించారు. ఇందులో ప్లాట్ నెం.163/పి, 1641పి, 165/పి, 168/పి మరియు మొత్తం 169 ఉన్నాయనీ ఇది ఫరూఖ్‌నగర్ శివారు రెవెన్యూ గ్రామం, షాద్‌నగర్ గ్రామ పంచాయతీ ప్రస్తుత షాద్‌నగర్ మున్సిపాలిటీ, షాద్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా వద్ద ఉంది, తగిన చట్ట ప్రక్రియను పాటించకుండా" అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం మున్సిపల్ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ విషయంలో మళ్ళీ సైట్‌ను ఇటీవల మున్సిపల్ అధికారులు తిరిగి తనిఖీ చేయగా, అది గమనించబడిందనీ మరియు డాక్యుమెంట్ నంబర్, 2735/99 ద్వారా నమోదు చేయబడిన మీ యాజమాన్య పత్రంతో ధృవీకరించబడింది మరియు ప్లాట్ యొక్క దక్షిణ భాగంలో 20 అడుగుల వెడల్పు గల రహదారి ఉందని కనుగొనబడింది మరియు 28.02.2025 నాటి మీ వివరణ మరియు రెడ్ పిటిషన్ నంబర్ 8641/2025లోని గౌరవనీయ హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, మీరు మీ ప్లాట్ చుట్టూ 1000 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో కాంపౌండ్ వాల్‌ను నిర్మించారనీ రోడ్డు భాగాన్ని ఆక్రమించి రోడ్లను మూసివేసారు, దీనివల్ల వాహనాలు మరియు ప్రజలు ఆ రోడ్డు గుండా వెళ్లకుండా అడ్డంకులు ఏర్పడుతున్నాయనీ, ఇది టి ఎస్ ఎం చట్టం-2019లోని సెక్షన్ 185 నిబంధనలను ఉల్లంఘించడం మరియు లేఅవుట్ నిబంధనలకు విరుద్ధం అని ఇందులో పేర్కొన్నారు. కాబట్టి, ఈ నోటీసు అందిన తేదీ నుండి (03) మూడు రోజులలోపు కాంపౌండ్ వాల్‌ను కూల్చివేయాలని ఇందుమూలంగా ఆదేశించడం జరిగింది. లేని పక్షంలో మునిసిపాలిటీ తదుపరి నోటీసు లేకుండా కాంపౌండ్ వాల్ తొలగింపుకు చర్య తీసుకుంటుందనీ మరియు తెలంగాణ మునిసిపాలిటీల చట్టం-2019 ప్రకారం తొలగింపు ఖర్చును మీ నుండి వసూలు చేస్తారనీ మున్సిపల్ శాఖ హెచ్చరించి గురువారం మున్సిపల్ శాఖ అధికారులు రంగంలోకి దిగి ఆక్రమణలు కూల్చేశారు.

### అసలు ఈ స్థలం ఎవరిది..?

ప్రస్తుతం వివాదాస్పదమైన ఈ స్థలం వెనుక అసలు మతలబు వేరే ఉందని స్థానికులు చెబుతున్నారు అసలు ఈ భూమి స్థలం ఎవరిది? ఎవరికి ఎలా వచ్చింది? ఇప్పుడు కబ్జాపై ఉన్న వాళ్ళు అన్ని రికార్డులతో సహా సరిగ్గానే ఉన్నారా? లేక ఇతర అంశాలు ఏవైనా ఉన్నాయా? అన్న కోణంలో కొత్త ట్విస్ట్ ప్రారంభమైంది. వీటికి సంబంధించిన అన్ని విషయాలు త్వరలోనే వెలుగు చూడనున్నాయి ఈ స్థలం అసలు ఎవరిది దీనికి యజమాని ఎవరు అనే కొత్త అంశాలు తెరపైకి వస్తున్నాయి త్వరలోనే సాక్షాదారులతో సహా అవి వెలుగులోకి రాబోతున్నాయి..

# కష్టపడండి...అభివృద్ధి పథంలో సాగండి

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - రూ. 5 కోట్లతో పనులు మంజూరు**

**- పరిగి రోడ్డు నుండి సీఎస్కే విల్లాస్ వరకు త్వరలో రోడ్డు పనులు ప్రారంభం**

**- సీఎస్కే విల్లాస్ లో పలు అభివృద్ధి పనులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



అభివృద్ధి పనులలో తాను ఎల్లప్పుడూ ముందే ఉంటానని, నా సహాయ సహకారాలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని, అందరూ కలిసికట్టుగా ఉండి సీఎస్కే విల్లాస్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సీఎస్కే విలాస్ కు సంబంధించి గతవారం ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడు బంటారం మహేష్ గౌడ్ తో పాటు నూతన కమిటీ, మరియు విల్లాల యజమానులు ఈరోజు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండి కాలనీ అభివృద్ధికై అందరిని కలుపుకొని పోవాలని నూతన కమిటీకి సూచించారు. నూతన కమిటీని సన్మానించి సత్కరించిన అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ సీఎస్కే విల్లాస్ కు సంబంధించిన అభివృద్ధి పనులలో ఇప్పటికే పనులు శాంక్షన్ చేయించానని, నూతన కమిటీ కోరిక మేరకు పరిగి రోడ్డు నుండి సీఎస్కే విల్లాస్ వరకు 5 కోట్ల రూపాయలతో వారం పది రోజుల్లో పై పనులు ప్రారంభిస్తామని తెలిపారు. సీఎస్కే విల్లాస్ లోని పలు అభివృద్ధి పనులకు కూడా తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా నూతన కమిటీకి తెలిపారు. భేదాభిప్రాయాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండి సీఎస్కే విల్లాస్ అభివృద్ధికి కృషి చేయాలని అందరికీ సూచించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరును కలవడం చాలా సంతోషం అన్నారు. సీఎస్కే విలాస్ కు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో చర్చించడం చాలా ఆనందదాయకం అన్నారు. సీఎస్కే విల్లాస్ కు సంబంధించి పలు అభివృద్ధి పనులకు, తమ నూతన కమిటీకి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర సహాయ సహకారాలు అందిస్తానని మాటివ్వడం, 5 కోట్ల రూపాయలతో పరిగి రోడ్డు నుండి సీఎస్కే విల్లాస్ వరకు నూతన రోడ్డు ప్రారంభం పది పదిహేను రోజుల్లో పనులు మొదలవుతాయి అని చెప్పడం, అభివృద్ధికి అండదండలివ్వడం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కే చెల్లిందన్నారు. నూతన కమిటీతో సావధానంగా మాట్లాడి, పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం పట్ల సీఎస్కే విల్లాస్ ఏకగ్రీవ నూతన కమిటీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అరటి యాదయ్య, అధ్యక్షులు బంటారం మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇంజమూరి గోపాల్, ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, జనరల్ సెక్రెటరీ బిఎల్వి ప్రసన్న, జాయింట్ సెక్రెటరీ పర్వతపురం బిక్షపతి, కోశాధికారి మైన బాలకృష్ణ, కాలనీవాసులు మహేష్ గౌడ్, నాగిళ్ళ కిషోర్ కుమార్, దిడ్డి గోపాల్ నారాయణ, డాక్టర్ శివానంద్, సందీప్ అరుణ మేడం దత్తు, మరియు ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు.

## ముట్పూర్ గ్రామంలో వరిదాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

# పీఏసిఎస్ ఛైర్మన్ దామోదర్ రెడ్డి



కొందుర్గ్ మండలం ముట్పూర్ గ్రామంలో వరిదాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఏసిఎస్ ఛైర్మన్ దామోదర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు జితేందర్ రెడ్డి,మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, తూంపల్లి రాంచెంద్రయ్య, ఉత్తరాస్ పల్లి ఎంపీటీసీ తనయుడు అంజి రెడ్డి, కొందుర్గ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొరిగే నరేందర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగులపల్లి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు, గోపాల్, అంతిరెడ్డి, రాజు వ్యవసాయ శాఖ అధికారులు, పిఏసిఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన షాద్ నగర్ నూతన ఏసీపి లక్ష్మి నారాయణ

**ఏసీపి రంగ స్వామికి వీడ్కోలు పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**అధికారులను కలుసుకున్న పలువురు కాంగ్రెస్ నాయకులు**




నూతన ఏసీపీ లక్ష్మి నారాయణ గురువారం ఏసీపీగా బాధ్యతలు చేపట్టారు. రెండు సంవత్సరాలు ఇక్కడ సేవలు అందించి బదిలీ అయిన ఏసీపీ రంగస్వామి ఆయనకు చార్జ్ అప్పజెప్పారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులను స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు సన్మానించారు. ఏసీబీ రంగస్వామికి షాలువ కప్పి వీడ్కోలు తెలిపిన పిఏసిఎస్ ఛైర్మెన్ దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు కేకే కృష్ణ, తూంపల్లి రాంచెంద్రయ్య, కొందుర్గ్ ఎస్సి సెల్ అధ్యక్షులు బొరిగే నరేందర్, అడ్వకేట్ బసప్ప పాల్గొన్నారు.

# హనుమాన్ వాహనం "ఒంటె" అందజేసిన ప్రిన్సిపల్ దంపతులు



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి పాత ఊరిలోని బాపనమ్మ ఆలయం వెనుకు ఆనంద్ నగర్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు నాగదేవర ఫణి శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామునండి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాగా అనపర్తి జిబిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పిఆర్ ఎల్ స్వామి భారతి దంపతులు హనుమాన్ వాహన విగ్రహం "ఒంటె" విరాళంగా అందజే శారు. ఈ సందర్భంగా ఒంటె విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న సమారాధనలో బత్తుల పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## ఆపరేషన్ సిందూర్'పై యూఏఈ, జపాన్ ప్రశంసలు

పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న తీరును అంతర్జాతీయంగా ఎండగట్టేందుకు భారత్ కీలక చర్యలు చేపట్టింది. అఖిలపక్ష బృందాలను యూఏఈ, జపాన్లకు పంపిన భారత్, 'ఆపరేషన్ సిందూర్' వంటి ఉగ్రవాద నిర్మూలన కార్యక్రమాలను వివరించింది. శివసేన శ్రీకాంత్ షిండే నిషేధం యూఏఈలో పర్యటిస్తున్న బృందం అక్కడి అధికారులతో సమావేశమై పాక్ దుశ్చర్యలను ఎండగట్టారు. యూఏఈ నుంచి పూర్తి మద్దతు లభిస్తున్నట్లు భారత రాయబార కార్యాలయం తెలిపింది.



# కేసీఆర్‌కు కవిత లేఖ.. వేరు కుంపటికి రెడీ అయిందా?



బీఆర్ఎస్ పట్ల కవిత తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారని ప్రచారం జోరుగా జరుగుతుండగా.. ఆమె పేరుతో తాజాగా బయటకు వచ్చిన ఓ లేఖ కలకలం రేపుతోంది. ఇందులో ఆమె బీఆర్ఎస్ రజతోత్సవ సభపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. నెగిటివ్ %-% పాజిటివ్ ఫీడ్ బ్యాక్ అని కేసీఆర్ కు కవిత లేఖ రాసినట్లుగా చెబుతున్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగంలోని ప్లస్, మైనస్ లను లేఖ ద్వారా వివరించారు కవిత. ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకించడం , పహల్గం మృతులకు మౌనం పాటించాలని కోరడం , రేవంత్ పేరును ప్రస్తావించకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని చెప్పడం బాగుందని లేఖలో పేర్కొన్నారు. నెగిటివ్ ఫీడ్ బ్యాక్ లో మాత్రం సంచలన అంశాలను ప్రస్తావించారు.మొత్తం ప్రసంగంలో కేవలం రెండు నిమిషాలు మాత్రమే బీజేపీని టార్గెట్ చేయడంతో, భవిష్యత్ లో బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటుంది అనే సందేశం వెళ్లేందుకు కారణం అయిందని పేర్కొన్నారు. తనను జైలుపాలు చేసిన బీజేపీని విమర్శించకపోవడం వ్యక్తిగతంగా తనకు అసంతృప్తిని మిగిల్చినదని ప్రస్తావించారు. అలాగే , బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశాలను ప్రస్తావించకపోవడం, ఎస్సీ వర్గీకరణపై మాట్లాడక పోవడం పట్ల చాలామంది అసంతృప్తిగా ఉన్నారని చెప్పుకొచ్చారు. అలాగే, స్టేజ్ పై బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్న నేతలను మాట్లాడించాల్సింది అని తన అభిప్రాయాన్ని లేఖ ద్వారా వెల్లడించారు కవిత. అయితే , ఈ లేఖ ఆమె రాసిందని అంటున్నా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆమెకు కేసీఆర్ వద్ద స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం ఉంటుందని, అలాంటిది లేఖ రూపంలో తన అభిప్రాయాన్ని వెల్లడించే అవకాశం లేదని కొట్టిపారేస్తున్నారు. అయితే, కవిత జైలు నుంచి బయటకు వచ్చాక ఆమెను రాజకీయాలకు దూరంగా ఉండాలని కేటీఆర్ ఆదేశించారని తెలుస్తోంది. అన్నయ్య మాటకు విలువ ఇవ్వకుండా కవిత వ్యవహరిస్తుండటంతో కేసీఆర్ దగ్గరకు వెళ్లేందుకు కవితకు డోర్లు క్లోజ్ అయ్యాయని , ఈ కారణంగానే ఆమె లేఖ ద్వారా తన అభిప్రాయాన్ని వెల్లడించారని వాదనలు వినిపిస్తున్నాయి. ఆమె వేరు కుంపటికి రెడీ అయ్యే ఈ లేఖ రాసి ఉంటుందని అంటున్నారు.

# విజయవంతమైన వీర హనుమాన్ విజయాత్ర

**షాద్ నగర్ లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు**

**ముఖ్య అతిథిగా విచ్చేసిన బజరంగ్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ చందర్**

**శోభాయాత్రలో పాల్గొన్న బిజెపి విహెచ్పి తదితర అనుబంధ సంఘాల నాయకులు**





రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో గురువారం విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన వీర హనుమాన్ విజయ యాత్ర అట్టహాసంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి బజరంగ్దళ్ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ చంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక విశ్వహిందూ పరిషత్ ప్రముఖ బండారు రమేష్, బిజెపి నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అందే బాబయ్య యువ నాయకుడు చెట్ల వెంకటేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమైన శోభాయాత్రలో హనుమాన్ చాలీసా పఠనంతో ప్రారంభించి ఆధ్యాత్మిక పాటల ద్వారా ఆంజనేయస్వామిని పూజిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రముఖ్ బండారి రమేష్, ముఖ్య అతిథిగా విచ్చేసిన బజరంగ్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ చందర్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, షాద్ నగర్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, మాజీ కౌన్సిలర్ చెట్ల నర్సింలు, హిందూ వాహిని చెట్ల వెంకటేష్, విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రముఖ్ మఠం రాచయ్య, బిజెపి పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్ పటేల్, జంబుల నరసింహ, హనుమంత్ రెడ్డి, ప్యాట అశోక్, మోహన్ సింగ్, తోకల దామోదర్ రెడ్డి, మల్చలం మురళిలతో పాటు పలువురు విశ్వహిందూ పరిషత్, బిజెపి, బజరంగ్ దళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆధ్యాత్మిక సేవలను అందజేశారు. యాత్ర పెద్ద ఎత్తున విజయవంతం చేయడంతో నిర్వాహకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అంగరంగ వైభవంగా శోభాయమానంగా జరిగిన శోభాయాత్ర పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

# పెరుగుతున్న కోవిడ్ కేసులు.. మాస్కులు తప్పనిసరి?


**హైదరాబాద్:మే 22**

కేరళ రాష్ట్రంలో కరోనా కొత్త వేరియంట్ కేసులు పెరుగు తున్నందున రోగలక్షణ వ్యక్తులు మాస్కులు ధరించాలని రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ సూచిం చారు. కేరళలో కరోనా కొత్త వేరియంట్ కేసులు పెరుగు తున్నందున రోగలక్షణ వ్యక్తులు మాస్కులు ధరించాలని మంత్రి వీణా జార్జ్ సూచించారు. ప్రస్తుతం ఆగ్నేయాసియాలో వ్యాపిస్తున్న ఓమిక్రాన్ ఉప-వేరియంట్లు %జీచీ. 1, ూఖీ%. 7, మరియు %చీదీ% 1.8 స్వల్ప అనారోగ్యానికి కారణమవుతాయని జార్జ్ గుర్తించారు. మే నెలలో ఇప్పటివరకు కేరళలో 182 కొత్త కోవిడ్-19 కేసులు నమోదయ్యాయి. రాష్ట్ర ఆరోగ్య అధికారులు మాస్కుల వాడకం తప్పనిసరి చేశారు. వైరస్ పట్ల జాగ్రత్త వహిం చాలని పేర్కొన్నారు. బుధవారం తిరువనంత పురంలో జరిగిన రాష్ట్ర రాపిడ్ రెస్పాన్స్ టీం సమావేశానికి అధ్యక్షత వహించిన ఆరోగ్య మంత్రి వీణా జార్జ్, ఆగ్నేయాసియా లో ఇన్ఫెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇతర దేశాలలో కేసులు పెరుగుతున్నాయి, మనం సిద్ధంగా ఉండాలి" అని జార్జ్ అన్నారు. కొట్టాయం, ఎర్నాకుళం, తిరువనంతపురంలలో కేసుల సంఖ్య ఎక్కువగా ఉంది. మంత్రి ప్రకారం, కొట్టాయంలో అత్యధికంగా 57 ఇన్ఫెక్షన్లు నమోదయ్యా యి, తరువాత ఎర్నాకుళం (34) తిరువనంత పురం (30) ఉన్నాయి. ఈ వారం ప్రారంభంలో మే నెలలో కేరళ మొత్తం కోవిడ్ కేసుల సంఖ్య 250 దాటింది. హాంకాంగ్, సింగపూర్, థాయిలాండ్ లలో నమోదైన కేసుల సంఖ్యతో ఇది సమానంగా ఉంది. ప్రస్తుతం ఆగ్నేయాసియాలో వ్యాపిస్తున్న ఓమిక్రాన్ ఉప-వేరియంట్లు %జీచీ. 1, ూఖీ%. 7, మరియు %చీదీ% 1.8 ఎక్కువగా వ్యాప్తి చెందుతాయని, అయితే స్వల్ప అనారోగ్యానికి కారణమవుతాయని జార్జ్ గుర్తించారు.



## సబ్బుకు అంబాసిడర్గా తమన్నా.. కర్ణాటకలో మరో వివాదం

మైసూర్ శాండల్ సబ్బుకు బ్రాండ్ అంబాసిడర్గా తమన్నాను నియమించడం కర్ణాటకలో వివాదాస్పదమైంది. రూ.6.20 కోట్లు రెమ్యునరేషన్తో రెండేళ్ల కాలానికి ఆమెను తీసుకున్నట్లు సమాచారం. రాష్ట్రానికి చెందిన సబ్బుకు అంబాసిడర్గా కన్నడ హీరోయిన్స్ ఎవరూ దొరకలేదా అంటూ అక్కడి వీరాభిమానులు మండిపడుతున్నారు.కర్ణాటకను దాటి మార్కెట్ దక్కించుకునేందుకే తమన్నాను తీసుకున్నట్లు రాష్ట్ర వాణిజ్య మంత్రి పాటిల్ వివరణ ఇచ్చారు.



## జిల్లేడు చౌదర్ గూడ మండలంలో గుంజల్ పహాడ్ గ్రామంలో బీసీ సేన మహిళా కమిటీ ఏర్పాటు

**బీసీ సేన మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహిళ గ్రామ కమిటీల ఎన్నిక**

**అధ్యక్షురాలుగా బీసా చిట్టెమ్మకి నియామక పత్రాన్ని అందజేసిన జయ శ్రీకాంత్**



రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదర్ గూడా మండలంలోని గుంజల్పహాడ్ గ్రామంలో కమిటీ వేయడం జరిగింది. ఉపాధ్యక్షురాలు కల్లేపల్లి అలివేలు ప్రధాన కార్యదర్శి వడ్ల సునీత కార్యదర్శి వడ్డే లావణ్య కోశాధికారి కురువ సంధ్య కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ మాట్లాడుతూ అధ్యక్షత వహిస్తూ నేటి సమాజంలో మన పిల్లలకు భవిష్యత్తులో న్యాయం జరగాలంటే మహిళలందరూ ఏకతాటి పైకి వచ్చి మన హక్కుల్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మీ మహిళలంతా ఏకమై ముందడుగు వేస్తే మీ వెంటే బిసి సేన ఉంటుందని అన్నారు మీకు జరిగే అన్యాయంలో ప్రతి సమస్యలో న్యాయం జరగాలంటే బీసీలు అందరూ ఉండాలి అలా జరగాలంటే మహిళా శక్తి కూడా ఎంతైనా అవసరం ఉందన్నారు.

కార్యక్రమంలో నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు చెన్న బాలరాజు మరియు ప్యాటశ్రీకాంత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## మలేసియాలో జైలు పాలైన తెలంగాణ వాసులు.. ఇండియాకు చేరుకున్నారు

హైదరాబాద్: మలేసియాలో జైలు పాలైన తెలంగాణ వాసులు.. భారాస



కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చొరవతో విడుదలై బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ ప్రక్రియలో కీలకంగా వ్యవహరించిన ఖానాపూర్ భారాస నేత భూక్యా జాన్సన్‌నాయక్‌తో కలిసి బుధవారం నందినగర్‌లోని నివాసంలో కేటీఆర్‌ను బాధితులు, వారి కుటుంబసభ్యులు కలిశారు. ఈ సందర్భంగా భావోద్వేగానికి గురైన వారిని కేటీఆర్ అనునయించారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కడెం మండలం లింగాపూర్, దస్తురాబాద్ మండలం మున్యాల్‌కు చెందిన ఆరుగురు ఉపాధి కోసం గత సంవత్సరం మలేసియాకు వెళ్లారు. అక్కడ ఓ కేసులో అరెస్టయ్యారు. ఈ విషయం కేటీఆర్ దృష్టికి రావడంతో.. ఆయన తమ పార్టీ నేత జాన్సన్ నాయక్‌తో మాట్లాడి వారి విడుదలకు ప్రయత్నించాలని కోరారు. కేటీఆర్ సూచనతో మార్చిలో మలేసియా వెళ్లిన జాన్సన్.. జైల్లో ఉన్న లింగాపూర్ గ్రామానికి చెందిన రాచకొండ నరేశ్, తలారి భాస్కర్, గురుజాల శంకర్, రాజేశ్వర్, గుండా శ్రీనివాస్, మున్యాల్ గ్రామానికి చెందిన యమునూరి రవీందర్‌ను కలిశారు. అక్రమ ఆయుధాల కేసులో అరెస్టయ్యారని తెలుసుకున్న జాన్సన్.. సొంత నిధులతో స్థానిక న్యాయవాదులను నియమించి.. న్యాయపరమైన ప్రక్రియ వేగవంతంగా జరిగేలా చూశారు. మే 12న మలేసియాకు మళ్లీ వెళ్లి.. అక్కడి కోర్టు విధించిన జరిమానా చెల్లించి, వారిని స్వదేశానికి తీసుకొచ్చారు.

## నిరుపేదలకు స్వంత ఇంటి కలను నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇంటి పథకం

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**




**శంకర్‌పల్లి తెలుగు వెలుగు మే 22** :గురువారం శంకర్ పల్లి మున్సిపల్ మరియు మండలంలోని గోపులారం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులకు పట్టాలను పంపిణి చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతు స్వంత స్థలం ఉన్న అర్హులు అందరికి ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం 5 లక్షలు ఇస్తుందని అన్నారు, భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం శంకర్ పల్లి మండలం గోపులారం గ్రామంలో నూతనంగా నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకయ్య గౌడ్, శంకర్ పల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సా త విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ కాశెట్టి చంద్రమోహన్, గోపులారం మాజీ సర్పంచ్ పొడువు శ్రీనివాస్, మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

శుక్రవారం 23-5-2025



## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ను కలిసిన శంకర్ పల్లి వార్తక సంగం



**తెలుగు వెలుగు 22**
ప్రతినిధులు, గురువారం శంకర్ పల్లి వార్తక సంగం నాయకులు బెజగాం రాజు, దండు మోహన్, ఎండీ జకీర్, తదితరులు ఇందిరమ్మ ఇంటి కార్యక్రమం లో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు

## భూసార పరీక్షలు విధిగా నిర్వహించాలి




**తెలుగు వెలుగు ప్రతినిధి (అశ్వారావుపేట)**
భూసార పరీక్షలు విధిగా నిర్వహించాలని ప్రొఫెసర్ రాంప్రసాద్ పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు భూసార పరీక్షలపై ములకలపల్లి గుడ్ షెఫర్డ్ ఆధ్వర్యంలో గురువారం వ్యవసాయ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్లు డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ పావని, డాక్టర్ నీలిమలు మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల తయారీ, కిచెన్ గార్డెన్ పై అవగాహన కల్పించారు. అదేవిధంగా భూసార పరీక్షలు నిర్వహించడం వలన కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ నిర్మల, మహిళ రైతులు, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నందిపాడులో కామ్రేడ్ లక్ష్మక్క సంతాప




**తెలుగు వెలుగు ప్రతినిధి (అశ్వారావుపేట)**
మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో అమరజీవి కామ్రేడ్ ధర్ముల లక్ష్మక్క సంతాప సభ సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అశ్వారావుపేట మండల నాయకుడు ధర్ముల శ్రీరాములు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాస్ లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ నందిపాడు ప్రాంతంలో గత 40 సంవత్సరాలకు పైగా విప్లవ నిర్మాణం కోసం కృషి చేస్తున్న కార్యకర్తలకు, నాయకులకు తల్లి లాగా ఆదరించి విప్లవ ఉద్యమ నిర్మాణానికి కృషిచేసినట్లు తెలిపారు. అంతేకాకుండా మందారం చంద్రకూపు పోడు భూమి పోరాటంలో క్రియా శీలకంగా పోరాడటం జరిగిందని లక్ష్మక్కను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అశ్వారావుపేట మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, కారం మల్లేష్, కారం రాజులు, కారం మల్లయ్య, ధర్ముల రాంబాబు, మడకం రామకృష్ణ, కాక బాబు, జెడ్డి నారాయణ, పి ఓ డబ్ల్యు గ్రామ నాయకురాలు ధర్ముల కనకమ్మ, కారం రాజమ్మ, పెనుబల్లి మంగ, అరుణోదయ కళాకారులు కారం తులసి, కారం ఎర్రయ్య, అనురాధ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**తెలుగు వెలుగు(ఎర్రగట్లమండలం)**
నిజామాబాద్ జిల్లా ఎర్రగట్ల మండలంలోని బట్ట పూర్ గ్రామంలో 26 మందికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులతో కలిసి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీడీవో వెంకటేశ్వర్లు ముగ్గు పోశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాలే శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాట్లాడుతూ.. బట్టపూర్ గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని మంజూరైన లబ్ధిదారులు ఇండ్లను నిర్మించుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆకుల రవి పార్టీ నాయకులు రఫీ నరేందర్ యాదవ్ జితేందర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోలి కైలాష్, తాటిపల్లి కావ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కొండ రామకృష్ణ, కారోబార్ కొండ శంకర్,తదితరులు, పాల్గొన్నారు.

# అది నిజం కాకపోతే జగన్ రాజీనామా చేస్తారా?: సోమిరెడ్డి సవాల్

**ఉర్సాకు రూపాయికే భూమి కేటాయిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్న సోమిరెడ్డి**

**అబద్ధమని తేలితే జగన్ రాజీనామా చేయాలని డిమాండ్**

**వైసీపీ మనుగడ కోసమే జగన్ మీడియా ముందుకు వచ్చారన్న నక్కా ఆనంద్ బాబు**




మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇవాళ మీడియా ముందుకు వచ్చి చేసిన ఆరోపణలపై తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రస్థాయిలో స్పందించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జగన్‌కు బహిరంగ సవాల్ విసిరారు. ఉర్సా సంస్థకు రూపాయికే భూములు కేటాయించామని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, లేదంటే అబద్ధాలు ప్రచారం చేస్తున్న జగన్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, వైసీపీ మనుగడ కోసమే జగన్ మీడియా ముందుకు వచ్చారని టీడీపీ నేత నక్కా ఆనంద్ బాబు విమర్శించారు. టీడీపీ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ మాట్లాడిన ప్రతి మాట అబద్ధమని, రాష్ట్ర అభివృద్ధిపై ఆయన చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అన్నారు. "మినిస్ట్రీ ఆఫ్ స్టాటస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ నివేదిక ప్రకారం ఏపీ 8.21% వృద్ధి రేటుతో దేశంలో రెండో స్థానంలో ఉంది. 9.69% వృద్ధి రేటుతో తమిళనాడు మొదటి స్థానంలో ఉంది. ఇది కేవలం 11 నెలల్లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయం. కానీ, జగన్ రెడ్డి మాత్రం గ్రోత్ రేటు ఘోరంగా పడిపోయిందని పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు" అని సోమిరెడ్డి పేర్కొన్నారు. ఐదేళ్ల విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, మద్యపాన నిషేధం పేరుతో కల్తీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీశారని, మద్యాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన అప్పులకు నేడు కూటమి ప్రభుత్వం వడ్డీలు కడుతోందని ఆరోపించారు. విశాఖ ఐటీ పార్క్‌లో ఉర్సా సంస్థకు 3.5 ఎకరాలు ఎకరా కోటి రూపాయల చొప్పున, మరోచోట 56.30 ఎకరాలు రూ. 50 లక్షల చొప్పున కేటాయించామని సోమిరెడ్డి తెలిపారు. "ఇడ్లీ వడ రేటుకు ఉర్సాకు భూములు ఇచ్చామని జగన్ కారుకూతలు కూస్తున్నారు. అలా ఇస్తే నేను సర్వేపల్లి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. అది నిజం కాకపోతే, యలహంక నుంచి వచ్చి పులివెందుల ఎమ్మెల్యే పదవికి జగన్ రెడ్డి రాజీనామా చేయాలి" అని సవాల్ విసిరారు.

కూటమి పాలనలో పరిశ్రమల ప్రోత్సాహక మండలి (%ాఖ్రాదీ%) ఆరు సార్లు సమావేశమై రూ. 4,95,000 కోట్ల పెట్టుబడులతో 4,55,000 ఉద్యోగాలకు ఆమోదం తెలిపిందని, మొత్తం రూ. 6 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తుంటే అందులో రూ. 3,19,000 కోట్లు రాయలసీమకే వస్తున్నాయని, ఇవి జగన్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వ్యవస్థలను సర్వనాశనం చేసి, కేంద్ర నిధులను దారిమళ్లించిన జగన్‌కు ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్, ఇప్పుడు విద్యుత్ గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. 2014-19లో తాము సాగునీటికి రూ.63,000 కోట్లు ఖర్చు చేస్తే, జగన్ రెడ్డి కేవలం రూ. 23,000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు. మరో టీడీపీ నేత నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ, వైసీపీ మనుగడ కోసమే జగన్ రెడ్డి ప్రెస్ ముందుకు వచ్చారని ఎద్దేవా చేశారు. "తాను ఎక్కడికీ పోలేదు, గెస్ట్ ఆర్టిస్టుగా అప్పుడప్పుడు వచ్చిపోతాను, పార్టీ ఉంటుంది, భయపడవద్దు అని నేతలకు చెప్పినట్లుంది ఆయన ప్రెస్ మీట్" అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ వృద్ధి రేటు 8.2%తో రెండో స్థానంలో ఉందని చెబుతుంటే జగన్‌కు ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తన హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి, పోలవరం పనులు మళ్లీ ఊపందుకోవడంతో ఓర్వలేక విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. 72% పూర్తయిన పోలవరాన్ని ఒక్క శాతం కూడా పూర్తి చేయకుండా, డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయేలా చేసి నాశనం చేశారని, నేడు ప్రభుత్వం రూ.800 కోట్లు ఖర్చు చేసి డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తోందని తెలిపారు. మైనింగ్‌పై జగన్ మాట్లాడటం సిగ్గుచేటని, తండ్రి అధికారంలో ఉన్నప్పటి నుండి ఓబులాపురం మైనింగ్ పాపంలో జగన్ హస్తం ఉందని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక పింఛన్ పెంచి ఇచ్చామని, వచ్చే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తున్నామని, చెప్పిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఒక్క గుంత కూడా పూడ్చలేదని, తాము రూ.1500 కోట్లు ఖర్చు చేసి రోడ్లు మరమ్మతు చేశామని తెలిపారు. "ఇతరులపై ఉమ్మివేయాలని చూస్తే అది జగన్ ముఖంపైనే పడుతుంది. జగన్ చేసిన విద్రోహాలను సరిదిద్దడానికి సమయం పడుతుంది. అయినా ప్రభుత్వం వెనక్కి తగ్గకుండా అభివృద్ధి పనులు చేస్తూ ముందుకు వెళ్తుంది. పీ4 మోడల్‌తో చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. పోలవరం, అమరావతిని పూర్తి చేస్తాం" అని నక్కా ఆనంద్ బాబు ధీమా వ్యక్తం చేశారు.

## 'ఆపరేషన్ సిందూర్'తో పొరుగు దేశాలతో పాటు
# ప్రపంచానికి సందేశం ఇచ్చాం: ఉపరాష్ట్రపతి

**ఆపరేషన్‌పై ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ ప్రశంసల వర్షం**

**ఉగ్రవాదులను ఏరివేస్తామని మోదీ ప్రపంచానికి చాటారన్న ధన్‌ఖడ్**

**ఇప్పటి భారత్ చాలా మారింది, విశ్వాసంతో ఉందని వ్యాఖ్య**

**సాయుధ దళాల సత్తాను ప్రపంచం చూసిందన్న ఉపరాష్ట్రపతి**




పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశంసించారు. ఈ ఆపరేషన్ ద్వారా ఉగ్రవాదానికి శిక్ష తప్పదని, ఉగ్రమూకలు ఎక్కడ నక్కినా ఏరివేస్తామనే బలమైన సందేశాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పొరుగు దేశాలతో పాటు యావత్ ప్రపంచానికి ఇచ్చారని ఆయన అన్నారు. ఇప్పటి భారతదేశం ఎంతో భిన్నమైనదని, పూర్తి ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఉగ్రవాదం విషయంలో ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. గోవా రాజ్‌భవన్‌లోని వామన్ వృక్షకళా ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన ప్రాచీన భారతీయ వైద్య నిపుణులు చరకుడు, సుశ్రుతుడుల కాంస్య విగ్రహాలను ఆవిష్కరించిన అనంతరం ఉపరాష్ట్రపతి ఈ వ్యాఖ్యలు చేశారు. దేశం గర్వపడేలా చేసిన మన సాయుధ బలగాలకు తాను సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత సైనిక దళాలు చూపిన ప్రతిభ అమోఘమని కొనియాడారు. శత్రువుల స్థావరాలను అత్యంత కచ్చితత్వంతో అంచనా వేసి, నిర్దేశిత లక్ష్యాలను విజయవంతంగా ఛేదించిన మన సైన్యం సత్తాను ప్రపంచ దేశాలు కూడా గుర్తించాయని వివరించారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత్ తన శక్తిసామర్థ్యాలను మరోసారి నిరూపించుకుందని ఉపరాష్ట్రపతి తెలిపారు.

# అనపర్తి నియోజకవర్గ "భవిష్యత్ ఎమ్మెల్యే" మనోజ్ రెడ్డి
## మహా గ్రూప్స్ చైర్మన్ ఎండి వంశీ కృష్ణ

**తెలుగు - వెలుగు,తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**
నల్లమిల్లి మూలా రెడ్డి కళా పరిషత్ 36 వ జాతీయస్థాయి సాంఘిక నాటికల పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహా గ్రూప్స్ చైర్మన్ %఑% ఎండి మారెళ్ళ వంశీకృష్ణ చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి.రాబోయే కాలంనాటి కాబోయే శాసన సభ్యులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి అని నల్లమిల్లి సుబ్బారెడ్డి, నల్లమిల్లి మూలా రెడ్డి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి యొక్క బాధ్యతలు తీసుకుని కష్టపడి పని చేసి ప్రజల ప్రేమాభిమానాలు పొంది ప్రజాసేవ చేసి ముందుకెళ్ళాల్సిన భాధ్యత, కళా పరిషత్ ముందుకు తీసుకెళ్లాల్సిన భాధ్యత నీ చేతుల మీద ఉందని మనోజ్ రెడ్డిని ఉద్దేశించి వంశీ కృష్ణ చేసిన వ్యాఖ్యలు టిడిపి వర్గాల్లో ఆనందం వెల్లివిరిసింది.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు నల్లమిల్లి మూలా రెడ్డి కుటుంబానికే అసెంబ్లీ సీటు రావడం విశేషం.రాబోయే కాలంలో కూడా ఆ కుటుంబానికే(మనోజ్ రెడ్డికె) సీటు ఖాయమని టిడిపి శ్రేణులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.దీనికి తోడు మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి వంటి ప్రముఖులు ఉండగా మహా వంశీ



చేసిన వ్యాఖ్యలతో టిడిపి శ్రేణుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం 23-5-2025



# హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం

**భజరంగ్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ చంద్ర బోస్**

**ప్రతి హిందువులో హనుమంతుని యొక్క గొప్పశక్తి ఉంది.. అది ధర్మ రక్షణ కోసం వినియోగించండి**

**హనుమాన్ శోభాయాత్ర హిందూ బంధువుల పిలుపు**





వీర హనుమాన్ శోభాయాత్ర పేరుతో బజరంగ్ దళ్ మరియు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం ఘన విజయం సాధించిందనీ ఇలాగే హిందూ ధర్మాన్ని పది కాలాలపాటు కాపాడాలని హిందూ బంధువులు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం జరిగిన వీర హనుమాన్ విజయాత్ర కార్యక్రమానికి వేలాదిగా హిందూ బంధువులు తరలివచ్చారు. ఈ శోభాయాత్రలో పాల్గొని పట్టణాన్ని జై శ్రీరాం, "బజరంగ్ బలికీ జై" నినాదాలతో మార్మోగించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యతిదులుగా బంజరంగ్ రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ వీఎచ్పీ నాయకులు బండారి రమేష్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్ డాక్టర్ రాచప్ప తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బజరంగ్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ చంద్ర బోస్ వీఎచ్పీ నాయకులు బండారి రమేష్ మాట్లాడుతూ.. హనుమంతుడు భక్తితో పాటు బలానికి, ధైర్యానికి ప్రతిరూపం. యువత హనుమంతుని స్ఫూర్తిగా తీసుకొని హిందూ సమాజాన్ని, దేశాన్ని కాపాడేందుకు ముందుకు రావాలి. హనుమంతుడు శ్రీరాముని కోసం లంకదహనం చేశాడు, మనం కూడా ధర్మ పరిరక్షణ కోసం ధైర్యంగా నిలబడాలి.దేశంలో హిందువులు ప్రమాదంలోకి నెట్టబడుతున్నారు హిందూ సమాజం ఇట్టి విషయాన్ని గమనించాలి ఈరోజు దేశంలో ప్రతి గ్రామంలో హనుమంతుడి గుడులు ఉన్నాయి కానీ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో దాదాపు 8000 గ్రామంలో హనుమంతుని గుడులను మాయం చేయటం జరిగింది హిందూ సమాజం త్వరగా మెల్కోవాల్సిన సమయం ఆసన్నం అయినది "హనుమంతుడిని ఆరాధించటం అంటే మనలో భయాన్ని తొలగించి ధైర్యాన్ని పెంపొందించటం.వీహెచ్పీ నేత బండారి రమేష్ మాట్లాడుతూ "హనుమంతుడు అనేది శక్తికి మారుపేరు. ఆయన్ని మనం ఆలయాల్లో చూసే దేవుడిగా కాక, మన జీవితాల్లో ఆశయంగా తీసుకోవాలి. యువత హనుమంతుడిని ఆదర్శంగా తీసుకొని హిందూ సమాజాన్ని రక్షించేందుకు సిద్ధంగా ఉండాలి."బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య మాట్లాడుతూ "హనుమంతుడు రాముని ఆజ్ఞకు లోబడి లక్ష్యాన్ని సాధించిన యోధుడు. నేడు యువతలో ఆ నిబద్ధత, ఆ దృఢ సంకల్పం అవసరం. దేశానికి నిజమైన సేవ చేయాలంటే హనుమంతుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి. సామాజిక న్యాయం, ధర్మ పరిరక్షణ %-% ఇవే ఇప్పుడు యువత ధ్యేయాలుగా మారాలి."ఆర్య వైశ్య సంఘం మలిపెద్ది శ్రీనివాస్ వారు ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ విశ్వహిందూ పరిషత్ జిల్లా సురక్ష ప్రముఖ్ ప్యాట వంశీ ప్రఖండ సంయోజక్ రోళ్ల గిరి వి హెచ్ పి హన్మంత్ రెడ్డి పట్టణ సంయోజక్ వినయ్ కుమార్ పట్టణ కార్యదర్శి వాద్యాల హృషీకేశ్ పట్టణ కోశాధికారి దిలీప్ రెడ్డి హిందూవాహిని పట్టణ అధ్యక్షులు రాఘవేందర్ కో కన్వీనర్ ఉడుత అజయ్, నాగిళ్ల ప్రభాకర్ వెంకటేష్ గుప్తా ప్రశాంత్ ముదిరాజ్ గిరి చెట్ల వెంకటేష్ మాల్చాలం మురళి వంశీ కృష్ణ హరిభూషణ్ కాసోజు శివ ప్రశాంత్ మనోహర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఊరిలో దేవాలయం బాగుంటే ఆ ఊరి ప్రజలు సుభిక్షంగా ఉంటారు : ఎమ్మెల్యే కృష్ణారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ఊరిలో దేవాలయం బాగుంటే ఆ ఊరి ప్రజలు సుభిక్షంగా ఉంటారనీ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ లోని అతి పురాతనమైన హనుమాన్ దేవాలయం శిథిలావస్థకు చేరడంతో సొంత నిధులతో గుడి మరమ్మత్తులు, ప్రహరీ గోడ నిర్మాణం ధ్వజస్తంభం ఏర్పాటుకు సంబంధించి గురువారం శంకుస్థాపన చేశారు.అలాగే ఫిరోజ్ గూడ లోని ముఖద్వారం కొరకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ అత్యంత పురాతనమైన హనుమాన్ దేవాలయం ఈ విధంగా శిథిలావస్థకు చేరడంతో భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు దేవాలయం మరమ్మత్తులు చేసి ధ్వజస్తంభం ఏర్పాటు చేస్తున్నామని అలాగే ప్రహరీ గోడ నిర్మాణం కూడా పూర్తి చేస్తామని అన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత సొంత నిధులతో గ్రామస్తులు సహకారంతో అతి పురాతనమైన కూకట్పల్లి రామాలయం పునర్నిర్మించుకున్నామనీ అలాగే నియోజకవర్గంలోని పురాతన దేవాలయాలకు తన వంతు సహాయం చేస్తూ భగవంతుడు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నానని ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఒక ఊరిలో దేవాలయం బాగుంటే ఆ ఊరి ప్రజల సుభిక్షంగా ఉంటారని అందుకనే నిత్య పూజలతో దేవాలయాలు కళకళలాడితే సిరిసంపదలతో, సుఖ సౌఖ్యాలతో గ్రామాలు కలకలాడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా


**- ప్రభుత్వ భూమి కనిపిస్తే కబ్జానే - రాజకీయ నాయకుల అండదండలతో నిరుపేదల భూముల అస్తగతం**

**- బడా బాబులకు జై కొడుతున్న పొలిటికల్ లీడర్స్ - కబ్జాదారులపై చర్యలు తీసుకోని అధికారులు**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 22 తెలుగు వెలుగు:**

ప్రభుత్వ భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు దర్జాగా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిని సంబంధిత అధికారులు రెవెన్యూ గ్రామపంచాయతీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం సిద్ధలూరు కొట్టాలగూడెం గ్రామంలోని తారాబాయి భర్తసామ్యా నాయక్ వయసు 63 సంవత్సరాలు కులం ఎస్టి లంబాడి మా గ్రామానికి చెందిన రాజకీయ నాయకులు తమ స్వంత లాభం కొరకు పేదల రైతుల భూములను దౌర్జన్యంగా లాక్కున్నారు. సర్వే నెంబర్ 176లో 4.20 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. కొంతమంది హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వ్యాపారులతో చేతులు కలిపి రాజకీయ నాయకులు నిరుపేదల భూములపై కన్నేసి అస్తగతం చేసుకుంటున్నారు.దీని దృష్టిలో ఉంచుకొని కొంతమంది గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులను హెచ్చరించిన పెడచెవిన పెడుతున్నారు. ఎవరైనా ఈ వెంచర్లో విక్రయాలకు కొనసాగిస్తే రానున్న రోజుల్లో ఇబ్బందులు పడతారని స్థానికులు అంటున్నారు.ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో నీ ఇష్టం ఉన్న చోట చెప్పుకో అంటూ భయభ్రాం తులకు గురి చేస్తున్నారు. ఎమ్మార్వో కు మేము ఫిర్యాదు చేయగా ఆర్ ఐ అక్కడికి వెళ్లి నడిపిస్తున్న వర్కును ఆపివేయడం తో అది ఆగడం లేదు అయినా మరొకటి రోజు జెసిబి పెట్టి మట్టి వేసి రూరల్ తో తొక్కిస్తున్నారు. మాకు న్యాయం జరిపించాలని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ఉక్కు పాద మోపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## గురుమూర్తి రెడ్డిని సత్కరించిన వైసిపి కోఆర్డినేటర్లు





**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా(అనపర్తి, రాజమహేంద్రవరం):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిశీలకులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డిని తూర్పుగోదావరి జిల్లా పార్టీ కోఆర్డినేటర్లు ఘనంగా సత్కరించారు.గురువారం రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరులో తిప్పల గురుమూర్తి రెడ్డి ని సత్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీకి గత పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి గురుమూర్తి రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ, మాజీ మంత్రి తానేటి వనిత, పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి (అనపర్తి), మాజీ ఎమ్మెల్యేలు తలారి వెంకట్రావు, శ్రీనివాస నాయుడు, రాజమహేంద్రవరం పార్లమెంట్ కోఆర్డినేటర్ గూడూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చైనా, టర్కీనే కాదు.. పాక్కి సపోర్టుగా మరో దేశం!



పాకిస్థాన్కు చైనా, టర్కీ దేశాలు ఆయుధాలను సరఫరా చేస్తున్నాయి. అయితే ఈ రెండు దేశాలు మాత్రమే కాదు.. మరో దేశం కూడా పాకు ఆయుధాలను సరఫరా చేస్తోంది. యూరప్లో ఉన్న నెదర్లాండ్స్ కూడా పాక్ కు ఆయుధాలు సప్లయ్ చేస్తుందట. చైనా తర్వాత పాకిస్తాను రెండో అతిపెద్ద ఆయుధాల సరఫరాదారుగా నెదర్లాండ్స్ ఉంది. పాక్ కు సహాయం చేస్తున్న నెదర్లాండ్స్కు కూడా టర్కీకి ఎదురైన అనుభవమే ఎదురుకావచ్చని నిపుణులు అంటున్నారు.

## కేసీఆర్ కుటుంబంలో లుకలుకలు?



కవిత తండ్రి కేసీఆర్కు రాసిన లేఖ తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. దీంతో కేసీఆర్ కుటుంబంలో లుకలుకలు బయటపడ్డాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. కుమార్తె కవిత, తండ్రి కేసీఆర్ను ప్రశ్నిస్తూ అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో ఈ లేఖ రాసినట్లుగా తెలుస్తోంది. 'మై డియర్ డాడీ' అంటూ ప్రారంభించిన ఈ ఆరు పేజీల లేఖతో బీఆర్ఎస్ పార్టీలో ఏదో జరగనుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

## సీఎం జిల్లాల సమీక్షలు.. ఎన్నికల కోసమేనా!



రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టుగా కనిపిస్తోంది. ఇందులో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారని, నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే సర్పంచులకు ప్రభుత్వం బకాయి పడి ఉన్న బిల్లులను రిలీజ్ చేసిందని సమాచారం. నిన్న ఒక్క రోజే 153 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేసింది.

# హైదరాబాద్‌కు కేంద్రం గుడ్ న్యూస్

**- 2000 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయింపు**

**- హైదరాబాద్‌కు 2,000 ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపు - పీఎం ఈ-డ్రైవ్ పథకంలో భాగంగా కేంద్రం నిర్ణయం**

**- కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి వెల్లడి - దేశవ్యాప్తంగా ఐదు నగరాలకు మొత్తం 14,028 బస్సులు**

**- రెండేళ్లలో రూ.10,900 కోట్ల ఆర్థిక కేటాయింపు - ఈ-ఆంబులెన్స్‌లు, ఈ-ట్రక్కులకు కూడా నిధులు**

హైదరాబాద్ నగర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పర్యావరణ హితమైన ప్రజారవాణాను ప్రోత్సహించే దిశగా చేపట్టిన పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద నగరానికి 2,000 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించినట్లు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. ఈ నిర్ణయంతో హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు, కాలుష్య నియంత్రణకు కూడా దోహదపడనుంది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాలపై ప్రధానంగా దృష్టి సారించారు. పథకం ప్రస్తుత దశలో బెంగళూరుకు సుమారు 4,500, ఢిల్లీకి 2,800, అహ్మదాబాద్‌కు 1,000, సూరత్‌కు 600 బస్సులతో పాటు హైదరాబాద్‌కు 2,000 ఎలక్ట్రిక్ బస్సులను అందజేయనున్నట్లు మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ సందర్భంగా మంత్రి కుమారస్వామి మాట్లాడుతూ, "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ఇప్పుడు సుస్థిర పట్టణ రవాణా దిశగా దృఢమైన అడుగులు వేస్తోంది. బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు, నగరాలు ప్రజారవాణాను మరింత పరిశుభ్రంగా, సమర్థవంతంగా మార్చేందుకు ఎలక్ట్రిక్ బస్సులను చురుకుగా స్వీకరిస్తున్నాయి," అని తెలిపారు. "మేము కేవలం ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించడమే కాకుండా, నూతన ఆవిష్కరణలు మరియు పర్యావరణ స్పృహతో భారతదేశ రవాణా వ్యవస్థ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాం" అని ఆయన వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పీఎం ఈ-డ్రైవ్ హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని కుమారస్వామి పేర్కొన్నారు. పీఎం ఈ-డ్రైవ్ కార్యక్రమం ద్వారా ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2026 వరకు రెండేళ్ల కాలంలో రూ.10,900 కోట్ల మొత్తం ఆర్థిక వ్యయంతో 14,028 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.




ఈ పథకం ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ ప్రయత్నాలలో ఒకటిగా నిలుస్తుందని, సకాలంలో బస్సుల పంపిణీ, కార్యాచరణ సంసిద్ధత, మరియు భాగస్వామ్య రాష్ట్రాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఈ పథకం కింద డిమాండ్ ఇన్సెంటివ్‌ను పొందేందుకు ఈవీ కొనుగోలుదారులకు ఈ-వోచర్లను కూడా భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టింది. అంతేకాకుండా, పీఎం ఈ-డ్రైవ్ పథకంలో భాగంగా ఈ-ఆంబులెన్స్‌లు, ఈ-ట్రక్కుల కోసం కూడా చెరో రూ.500 కోట్లు కేటాయించారు. రోగుల సౌకర్యవంతమైన రవాణా కోసం ఈ-అంబులెన్స్‌ల వినియోగాన్ని ప్రోత్సహించడం ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. అదేవిధంగా, వాయు కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్న ట్రక్కుల స్థానంలో ఈ-ట్రక్కులను కూడా పథకంలో చేర్చారు

# పహల్గామ్ దాడి వెనుక పాక్ ఆర్మీ చీఫ్ మతతత్వం: జైశంకర్ సంచలన ఆరోపణ

**మతం అడిగి 26 మంది పౌరులను ఉగ్రవాదులు చంపారని వెల్లడి**

**కశ్మీర్‌కు ఆర్థిక మూలాధారమైన పర్యాటకాన్ని దెబ్బతీసే కుట్ర అన్న జైశంకర్**

**ఆర్మీ చీఫ్ అభిప్రాయాలకు, ఉగ్రవాదుల చర్యలకు మధ్య సంబంధం ఉందని వ్యాఖ్య**

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ తీవ్ర మతతత్వ దృక్పథం ఉందని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఆరోపించారు. ఆ ఉగ్రదాడికి దారితీసింది మునీర్ యొక్క మతతత్వమేనని ఆయన అన్నారు. ఈ దాడిలో ఉగ్రవాదులు మతాన్ని ప్రాతిపదికగా చేసుకుని 26 మంది అమాయక పౌరులను దారుణంగా హత్య చేశారని ఆయన గుర్తుచేశారు. కశ్మీర్ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన పర్యాటకాన్ని దెబ్బతీయడానికి, ఉద్దేశపూర్వకంగా మత ఘర్షణలు సృష్టించడానికే ఈ దాడికి పాల్పడ్డారని జైశంకర్ ఒక డచ్ బ్రాడ్‌కాస్టర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ (ప్రస్తుతం ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి పొందారు) ఇటీవల చేసిన వ్యాఖ్యలు కూడా ఆయన మతతత్వ వైఖరిని స్పష్టం చేస్తున్నాయని అన్నారు. "తాము హిందువుల కంటే భిన్నమని మీ పిల్లలకు బోధించండి" అని పాక్ పౌరులకు మునీర్ పిలుపునివ్వడం, కశ్మీర్‌ను పాకిస్థాన్ 'జీవనాడి'గా అభివర్ణించడం వంటివి ఉద్రిక్తతలను మరింత పెంచాయని జైశంకర్ పేర్కొన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ వ్యక్తం చేసిన అభిప్రాయాలకు, ఉగ్రవాదుల చర్యలకు మధ్య స్పష్టమైన సంబంధం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ఇదే సమయంలో, పీఓకే భారత్‌లో




అంతర్భాగమని, దానిని పాకిస్థాన్ తిరిగి అప్పగించాలని జైశంకర్ మరోసారి డిమాండ్ చేశారు.

# వైఎస్సార్ లాగా జగన్ ఆ మాట ఎందుకు చెప్పలేకపోతున్నారు?: షర్మిల

**మద్యం కేసులో తప్పు చేయకుంటే జగన్ ఎందుకు వెనుకాడుతున్నారన్న షర్మిల**

**ఏ విచారణకైనా సిద్ధమని జగన్ ఎందుకు చెప్పడం లేదని నిలదీత**

**విచారణకు సిద్ధపడండి, నిర్దోషిత్వం**

**నిరూపించుకోండి అంటూ జగన్ కు హితవు**

వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మద్యం కేసులో తాను నిర్దోషినని చెబుతున్న జగన్, తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి గారిలా 'తప్పుంటే ఉరితీయండి' అని ధైర్యంగా ఎందుకు ప్రకటించడం లేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఏ విచారణకైనా సిద్ధమని చెప్పలేని పరిస్థితిలోనే జగన్ ఉన్నారని షర్మిల ఆరోపించారు. రాష్ట్రంలో మద్యం విధానానికి సంబంధించి వస్తున్న ఆరోపణలపై వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ, తాను ఏ తప్పూ చేయలేదని అంటున్నారని షర్మిల గుర్తుచేశారు. "మీరు నిజంగా నిర్దోషి అయితే, మీ తండ్రి రాజశేఖరరెడ్డి గారిలా 'నా తప్పుంటే నన్ను ఉరితీయండి' అని ఎందుకు చెప్పలేకపోతున్నారు? ఏ విచారణకైనా సిద్ధమని, సీబీఐతోనా లేక సిట్టింగ్ జడ్జితోనా దర్యాప్తు చేయించుకోమని మీరు ఎందుకు ధైర్యంగా చెప్పడం లేదు?" అని షర్మిల నిలదీశారు. అసెంబ్లీ వేదికగా రికార్డుల్లో ఈ విషయాన్ని చెప్పాలని, అలా చెప్పలేకపోవడమే ఆయన తప్పుచేశారనడానికి నిదర్శనమని ప్రజలు భావిస్తున్నారని ఆమె అన్నారు. పోలీసుల గురించి జగన్ చేసిన వ్యాఖ్యలను కూడా షర్మిల తీవ్రంగా ఖండించారు. "గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, పోలీసుల బట్టలు ఊడదీస్తాం, తరిమి తరిమి కొడతాం, విదేశాలకు వెళ్లినా వదిలిపెట్టం వంటి మాటలు మాట్లాడటం తగదు" అని షర్మిల పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో పోలీసు వ్యవస్థను జగన్ ఎలా వాడుకున్నారో, ముఖ్యంగా రఘురామ వంటి వారి విషయంలో ఎలా ప్రవర్తించారో ప్రజలు మర్చిపోలేదని ఆమె వ్యాఖ్యానించారు. అలాంటిది ఇప్పుడు పోలీసుల గురించి తక్కువ చేసి మాట్లాడటం సరికాదని హితవు




పలికారు. అసెంబ్లీ సమావేశాలకు జగన్ ఎందుకు హాజరు కావడం లేదని షర్మిల ప్రశ్నించారు. కనీసం మీడియా సమావేశంలోనైనా, మద్యం అమ్మకాలను కేవలం నగదు రూపంలోనే ఎందుకు చేశారనే దానికి ప్రజలు సమాధానం ఆశిస్తున్నారని, ఆ విషయం చెప్పకుండా దాటవేస్తున్నారని విమర్శించారు. తన చుట్టూ ఉన్నవారంతా మంచివారని, మచ్చలేని వారని చెప్పడం, సీబీఐ చేత దోషిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాశ్ రెడ్డి వంటి వారిని 'అమూల్ బేబీ', 'చిన్నవాడు', 'ఏమీ తెలియదు' అంటూ పక్కన పెట్టుకుని తిరగడాన్ని షర్మిల తప్పుబట్టారు. "అలాంటి వారికి మీరు ఇచ్చే సర్టిఫికెట్లు ఎవరికి కావాలి? నిజంగా నిర్దోషి అయితే, వ్యవస్థలో నిరూపించుకోవడానికి మార్గాలున్నాయి, కానీ మీరు ఆ పని చేయడం లేదు" అని షర్మిల అన్నారు. ఈ వైఖరే జగన్ దోషి అనే భావనను ప్రజల్లో కలిగిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు.

## బిజెపి నేతకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేత ప్రేమ కుమార్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

బిజెపి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ జగదీష్ బాబు పెళ్లిరోజు సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ శాలువాతో సత్కరించి పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణమోహన్, ఎస్ .శంకర్,సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాగ్ అమీర్ శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ జయంతి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

హనుమాన్ జయంతి, సాయిబాబా మందిర ద్వాదశ వార్షికోత్సవ సందర్భంగా కూకట్ పల్లి బాగ్ అమీర్ బాలాంజనేయ స్వామి దేవాలయం లో గురువారం ఉదయం సాయిబాబా ఆలయం ద్వాదశ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు శ్రీ బాలాంజనేయ స్వామి వారికి అభిషేకం, లక్ష తమలపాకుల పూజ, మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం, సాయంత్రం 6 గంటల నుండి స్వామి వారి వాహనమైన ఒంటెపై ఊరేగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటి అధ్యక్షులు ఆకుల లక్ష్మణరావు, ఆలయ ప్రధాన అర్చకులు రమణ పంతులు వారి బృందం, ఆలయ కమిటీ సభ్యులు అందరూ కలిసి ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో కూకట్ పల్లి, శేర్లింగంపల్లి నియోజకవర్గం డివిజన్ లోని పలు ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు భక్తులు, పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని సాయిబాబా ఆలయం లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి శ్రీ బాలాంజనేయ స్వామి వారిని దర్శించుకుని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులైనారు.

## ఘనంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు


**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో, కార్పొరేటర్ కార్యాలయం వద్ద, చర్చ్ లలో, దేవాలయాలలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీ వాసుల ఆహ్వానం మేరకు డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు కార్పొరేటర్ వెళ్లి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ జన్మదిన శు భసందర్బగా ఎన్టీఆర్ నగర్ షిరిడి సాయి బాబా దేవాలయంలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, శ్రేయాభిలాషులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వెంకటేష్ గౌడ్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలియచేసారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి రెండు ఎకరాల స్థలం కేటాయించాలని వినతి

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించవలసిందిగా కోరుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీలు జిల్లా కలెక్టర్కు గురువారం వినతి పత్రం అందజేశారు. తెలంగాణలో 10 ఏళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటోందనీ వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ తో పాటు కుత్బుల్లాపూర్, మేడ్చల్ ,ఉప్పల్, మల్కాజ్గిరి, మేడ్చల్ ఇన్చార్జులు జిల్లా కలెక్టర్ ను ఆయన కార్యాలయంలో కలిసి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించవలసిందిగా కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.

# సమస్యలపై కమ్యూనిస్టుల రాజీలేని పోరు

**- ఎపిలో అనేక సందర్భాల్లో రోడ్డెక్కిన ఎర్రజెండాలు - ప్రజల సమస్యలపై దాటవేత ధోరణిలో పాలకులు**



**అమరావతి:** తెలంగాణతో పోలిస్తే ఎపిలో కమ్యూనిస్టులు వివిధ సమస్యలపై వీధిపోరాటాలు ఎక్కువగానే చేస్తున్నారు. ఉద్యోగుల ఆందోళనలకు మద్దతు ఇవ్వటం ద్వారా సమస్యను బాగాను హైలెట్ చేశారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అరచేతిలో వైకుంఠం చూపించారు. వాస్తవంలో ఆర్థిక సంక్షోభం తీవ్రతరమైంది. ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్య ప్రజల ఆదాయాలు కుంచించుకుపోతున్నాయి. ఆర్థిక వ్యత్యాసాలు తీవ్రతరమవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించటంలో జన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యింది. అప్పులు చేయడం పంచి పెట్టడం అన్నరీతిలో పాలన సాగుతోంది. దీనిని ఎప్పటికప్పుడు కమ్యూనిస్టులు గట్టిగానే విమర్శిస్తున్నాయి. పోలవరం మొదలు, విశాఖ స్టీలు, కార్మికుల సమస్యలపై ఎపిలో కమ్యూనిస్టులు గట్టిగానే పోరాడుతున్నారు. ఇదే జగన్ ఆగ్రహానికి కారణమై ఉంటుంది. టిడిపి విమర్శిస్తే ఎదురుదాడి చేయొచ్చు. కానీ ఎర్రజెండాలు కూడా ఇలా చేయడమేంటన్న బాధ ఉండివుంటుంది. అందుకే అమరావతి, విశాఖ స్టీల్, కృష్ణపట్నం తదితర అంశాల్లో పెరుగుతున్న ప్రజా ఉద్యమాలు ఆటంకంగా మారుతున్నాయి. విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమం, విద్యార్థుల పోరాటాలు, మహిళ, దళిత, ఆదివాసీ ఉద్యమాలు, తాజా ఉద్యోగుల ఆందోళన ఇవన్నీ అందులో భాగమే. సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం ఆందోళనలను నిరంకుశంగా అణచటానికి ప్రయత్నం చేస్తున్నది. నష్టపోతున్న శ్రామికుల పక్షాన కమ్యూనిస్టులు, కార్మిక తదితర ప్రజాతంత్ర సంఘాలు నిలబడి పోరాడుతున్నాయి. ప్రజల మధ్య ఐక్యత కోసం కమ్యూనిస్టులు పోరాడుతున్నారు. వారిని చీల్చి ప్రజా ఉద్యమాలను బలహీన పర్చటానికి పాలక వర్గాలు కుట్ర పన్నుతున్నాయి. అందుకు కులం, మతం, ప్రాంతం లాంటి ఏ ఒక్క అంశాన్ని అధికార పార్టీ వదలటం లేదు. ఎపి కూడా అదానీ, అంబానీలకు స్థావరంగా మారింది. గంగవరం పోర్టు వాటాను అదానీపరం చేయటం తాజా ఉదాహరణ. కృష్ణపట్నం ఓడరేవు ఎప్పుడో వారి పరమైపోయింది. ఈ విధానాలను వ్యతిరేకిస్తున్న కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని, ప్రతిష్టను దెబ్బ తీయడానికి ఎర్రజెండాలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని సిపిఎం ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస రావు మండిపడ్డారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి చేసిన ద్రోహం చేసినా పోరాడలేని అశక్తతలో సిఎం జగన్ ఉన్నారని మండిపడ్డారు. అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగుదేశం వారికి లొంగిపోయి మతోన్మాద రాజకీయాలకు వంత పాడుతున్నాయి. బిజెపి మతోన్మాద ఎజెండాకు ప్రజా ఉద్యమాలు చెక్ పెడుతున్నాయి. నేరుగా కమ్యూనిస్టులపై విమర్శలు చేస్తే ప్రజలు సహించరు కాబట్టి అప్రతిష్టపాలైన తెలుగుదేశంతో ముడిపెట్టి కమ్యూనిస్టుల ప్రతిష్టను మసకబార్చాలనే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఉందన్నారు. చంద్రబాబు, జగన్ ఇద్దరూ తమ సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నారని వివిఎస్ ఆరోపించారు. రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేస్తున్నా ప్రశ్నించటం లేదు. అందుకే కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేస్తుంటే అధికార వైసిపికి కంటగింపుగా వుందన్నారు. ఆనాడు ఇదే రీతిలో కమ్యూనిస్టులపై దాడి చేసిన తెలుగుదేశం పార్టీ రీతిలోనే ఇప్పుడు జగన్ దాడికి దిగారని విమర్శించారు.

# కన్నుల పండువగా

# శ్రీ పోచమ్మ కళ్యాణం



**తెలంగాణ తల్లి వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, హాఫిజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడలో శ్రీ పోచమ్మ కళ్యాణం జీడిగింజల కిష్టయ్య ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ఆలయ ఆవరణలో గత రెండు రోజులుగా ప్రత్యేక పూజా కార్య క్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ అనంతరం శ్రీ పోచమ్మ కల్యాణ మహోత్సవాన్ని ఒగ్గు కళాకారులు మరియు వేద పండితులు కన్నుల పండువగా నిర్వహించారు.

గ్రామ నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి ఈ కల్యాణోత్సవాన్ని తిలకించారు. అలాగే పలువురు రాజకీయ ప్రముఖులు తరలివచ్చారు వారిలో మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్,వడ్డే జైపాల్,వాల హరీష్ రావు,ధాత్రీ నాథ్ గౌడ్,బోయిని మహేష్ యాదవ్,సహా పలువురు ప్రముఖులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి మహిళలు ఓడి బియ్యం, చీరలు కట్నకానుకలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పోచమ్మ కళ్యాణం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జీడిగింజల వెంకటేశ్,ముద్దంగుల మల్లేష్, కొల్లూరు మల్లేష్ యాదవ్,పి.జనార్ధన్ గౌడ్,జి. బాలరాజు, వి, రవి, వి.రమేష్, పి,రవి,రమేష్,శ్రీనివాస్ గౌడ్,దర్శన్, రమేష్ బండారి, అంకేనపల్లి ఆంజనే యులు, జంగయ్య, అంకేనపల్లి రమేష్ యాదవ్, ఎల్లారావు, పరమేష్,నవీన్,పోచయ్య, అశోక్, మహేశ్,విష్ణు, శేఖర్,మల్లేష్,సురేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## రెండు కూటముల

# పోరు ఎవరికోసం !

దేశంలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. ఇండియా కూటమి కూడా వేగంగా పావులు కదుపుతోంది. మోడీని గద్దె దించడమే లక్ష్యం అంటోంది. విపక్ష పార్టీల నేతలు, లెఫ్ట్ పార్టీల నాయకులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా హాజరైన భేటీ ప్రధాన లక్ష్యం మోడీని గద్దె దించమే. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను గతంలో ఏ విధంగా విఫలమయ్యామో..వాటిని ఎలా ఎదుర్కొంటామో కాంగ్రెస్ చెప్పడం లేదు. కాంగ్రెస్ గతంలో దశాబ్దాల కాలంపాటు దేశాన్ని పాలించింది. ఇప్పుడు కూటమిలో ఉన్న పలు ప్రాంతీయ పార్టీల నేతలు కూడా తమతమ రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులుగా పదవులు వెలగబెడుతున్నవారే. కాశ్మీర్ మంటల్లో చలికాచుకున్న అబ్దుల్లాలు కూడా కూటమిలో చేరారు. సోనా ఘస్కే దేఖో.. అన్న చందంగా వీరి పాలనతీరును గతంలో చూశాం. ఇప్పుడూ చూస్తున్నాం. వీరంతా కూటమి కట్టి దేశాన్ని ఒరగబెడతారంటే నమ్మడమెలా? చైనా సరిహద్దుల గురించి మాట్లాడుతున్న రాహుల్, గతంలో చైనా ఆగడాలను అడ్డుకోలేక పోయింది కాంగ్రెస్ అన్నది మరచిపోయినట్టు ఉన్నారు. కాంగ్రెస్ పాలనలోనే సర్వ అవలక్షణాలు చోటు చేసుకున్నాయి. అందుకే కాంగ్రెస్ ముక్త భారత్ అంటూ మోడీ ఇచ్చిన పిలుపుతో ఇప్పుడా పార్టీ గిలాగిలా కొట్టుకుంటోంది. సీనియర్లు ఒక్కొక్కరే జారుకుంటున్నా బింకం వదలలేదు. పదవులు అనుభవించిన నేతలే జారుకోవడం విశేషం. అలాగని జూనియర్లను లేదా యువతను ప్రోత్సహించే దిశగా పార్టీ చర్యలు తీసుకోవడం లేదు. మల్లికార్జున ఖర్గేను అధ్యక్షుడిని చేసినా పెద్దగా ప్రభావం కానరావడం లేదు. అలాగే కాంగ్రెస్ స్కంధా వారమంతా ఇండియా మీటింగ్‌కు ముందు నుంచే తదుపరి ప్రధాని రాహుల్ గాంధీ అంటూ ప్రకటనలు చేస్తున్నారు. హిమాచాల్,కర్నాటకల్లో గెలుపుతో కాంగ్రెస్‌లో ఉత్సాహం నెలకొనడం సహజమే అయినా... అంత సీన్ ఉందా అన్నదే అనుమానం. రాహుల్‌కు దేశీ, అంతర్జాతీయ సంబంధాలపై అవగాహన లేదన్నది ఆయన వ్యాఖ్యలు, అనుసరిస్తున్న విధానాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. విదేవాల్లో ఏం మాట్లాడాలో కూడా తెలియని వెర్రితనం ఆయనలో ఉంది. దేశ ప్రతిష్టను దిగజార్చేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. చైనా విషయంలోనూ ఇలాగే మాట్లాడుతున్నారు. పదేళ్ల యూపిఎ పాలనోల భాగస్వామిగా ఉంటూ దేశీయంగా మంచి నిర్ణయాలు తీసుకోవడంలో రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి ఇప్పుడు మోడీ బాధలు భరించలేని నేతలంతా ఇండియా కూటమిగా జతకట్టాయనడంలో సందేహం లేదు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పెద్దగా చొరవ చూపడం లేదు. విపక్షాలకు కూడా భరోసా కల్పించడం లేదు. కలసి పోరాడాలన్న ప్రతిపాదనలు ఎప్పటి నుంచో వచ్చినా సిద్దాంతపరంగా వాటిలో ఐక్యత మాత్రం కానరావడం లేదు. కెసిఆర్ ముక్త్ భిజెపి అంటూ ఇచ్చిన పిలుపు కూడా పనిచేయడం లేదు. ఎందుకంటే ఆయన కూడా ఇప్పుడు ఒంటరి పోరాటం చేయాల్సి వస్తోంది. ఈ క్రమంలో ఇండియా కూటమి కల ఫలిస్తుందా అన్న ఆశలు దరిదాపుల్లో కూడా లేవు. విపక్షాల్లో ఐక్యత అన్నది ఎండమావేనని దేశ చరిత్రను పరికిస్తే తెలుస్తుంది. అధికారం కోసం కలవడం..తరవాత తన్నుకోవడం...విడిపోవడం అన్నది భారతదేశ చరిత్ర నిత్యం చెబుతూనే ఉంది. ఇండియా కూటమిదంతా అవసరార్థం చేస్తున్న ప్రయత్నాలుగా చూడాలి. ఇప్పటికే కపిలి సిబల్ గులాం నబీ ఆజాద్ లాంటి వారు పార్టీని విడిచిపోయారు. వీరంతా పోతారని ఎప్పటినుంచో అనుకుంటున్నదే. కాంగ్రెస్ పార్టీనుంచి దేశాన్ని విముక్తం చేయాలని మోడీ లక్ష్యాన్ని ప్రకటించారు. దానిని దెబ్బతీయ డానికి అంది వస్తున్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటున్నారు. పోతున్న వారు తిన్నగా వెళ్లకుండా బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. రాహుల్ పై రాళ్లేస్తున్నారు. దీంతో రాహుల్ నాయకత్వంపై కాంగ్రెస్ పార్టీలో ఓ రకమైన నిరాశాభావం ఏర్పడింది. గులాంనబీ ఆజాద్ పోతూపోతూ రాహుల్ నాయకత్వంపై నాలుగు రాళ్లేశారు. అలాగే పార్టీ ఎట్లా దిగజారిపోయిందో, ఎందుకు దిగజారిందో ఆవేదన చెందారు. తన యాభైయేళ్ళ అనుబంధం తెంచుకున్న ఆయన కష్టకాలంలో పార్టీని వదిలిపెట్టి పోవడం ద్వారా ఇక కాంగ్రెస్ అనే నావ మునిగిపోక తపపదన్న సంకేతాలు ఇచ్చారు. పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి, దానిని చేపట్టడానికి ససేమిరా అంటున్న రాహుల్ తిరిగి పార్టీని నిలబెడతారన్న నమ్మకం ఒక్క సోనియాలో మత్రమే కనిపిస్తోంది. కాంగ్రెస్‌ను నమ్ముకున్న వాళ్లు తమను గట్టెక్కి స్తారన్న విశ్వాసంలో తల్లీ కొడుకులు ఉన్నట్టుగా ఉంది. కాంగ్రెస్ ఎవరి కారణంగా దిగజారి పోతున్నప్పటికీ దానిని నిలబెట్టుకొనేందుకు తనవంతు ప్రయత్నం చేసివుంటే బాగుండేది. ఈ క్రమంలో ఇప్పుడు ఇండియాకూటమి తెరపైకి వచ్చినా అధికార కాంక్షను పక్కన పెట్టి మనగలరా అన్నదే ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో పాలక ఎన్‌డీఏను ఎదుర్కోవడమనే ఏకైక లక్ష్యంతో 26 ప్రతిపక్షాల కొత్త కూటమి 'ఇండియా' ఆవిర్భవించింది. దీని లక్ష్యం కేవలం మోడీని గద్దె దించడమే తప్ప మరోటి కాదని తెలుస్తూనే ఉంది. ఇదికేవలం ఆపత్కాల కూటమిగానే అవతరించింది. కేంద్రంలోని మోడీ, బిజెపిలను ఎదుర్కోవడం తప్ప మరో లక్ష్యం వీరికి కనిపించడం లేదు. ఈ రెండు కూటములు ఒకనిని ఒకరు ఎదుర్కోవడం తప్ప దేశం ఎదుర్కొంటున్న సమస్యలను ఎలా ఎదుర్కొంటారో అన్న లక్ష్యం లేదు. దేశానికి ప్రత్యమ్నాయాంగా ఎలాంటి ప్రభుత్వాన్ని అందించగలమో అన్నది ప్రజలకు తెలియ చేయడం లేదు. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సమాధానం వీరివద్ద కానరావడం లేదు. కేవలం బీజేపీని ఓడించేందుకు అనుసరిం చాల్సిన వ్యూహాలపైనే ఈ విపక్ష కూటమి ఏకమయ్యిందన్న భావన ఉంది. తాము అధికారంలోకి వస్తే దేశానికి ఏంచేయబోతున్నారో చెప్పాలి.

# ఎలక్ట్రిక్‌క్ వాహనాలకు పెరుగుతున్న ఆదరణ

**న్యూఢిల్లీ:** సంప్రదాయ ఇంధనం బదులు విద్యుత్ ఛార్జీతో నడిచే వాహనాలకు ప్రోత్సాహం పెరుగుతోంది. ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి కూడా పెరుగుతోంది. దీంతో ఇంధనం ఆదాతో పాటు, కాలుష్యం కూడా అరికట్టవచ్చని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్‌తో పాటు కేంద్రం నుంచి ప్రోత్సాహం అందుతోంది. దీంతో భారతీయ ఆటోమోటివ్ పరిశ్రమకు చెందిన మూడు ఆటోమోటివ్ దిగ్గజాలు – మారుతి సుజుకి, హ్యుందాయ్, టాటా మోటార్స్... త్వరలో కొన్ని సబ్ కాంపాక్ట్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలను విడుదల చేయడానికి సిద్ధం అవుతున్నాయి. కంపెనీ ఎలక్ట్రిక్ వెహికల్ పోర్ట్‌ఫోలియోలో ముఖ్యమైన దశను సూచిస్తూ టాటా మోటార్స్ ఈ ఏడాది చివర్లో పంచ్ ఈవీని విడుదల చేయడానికి ఇప్పటికే సిద్ధంగా ఉంది. మరోవైపు హ్యుందాయ్ ఎక్స్‌టర్ ఈవీని కూడా పరీక్షిస్తోంది. ఇది దాని ఈవీ లైనప్‌లో చవకైన ఎలక్ట్రిక్ కారు కావచ్చు. మారుతి సుజుకి ఈ సంవత్సరం ప్రారంభంలో రాబోయే ఎలక్ట్రిక్ కార్ల టీజర్‌ను విడుదల చేసింది. వీటిలో ఎలక్ట్రిక్ వెర్షన్ మారుతి సుజుకి ఫ్రాంక్స్ మైక్రో ఎస్‌యూవీ అందరి దృష్టిని ఆకర్షించింది. టాటా పంచ్ ఈవీ 2023 పండుగ సీజన్‌లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఇది టాటా జిప్‌ట్రాన్ ఎలక్ట్రిక్ పవర్‌ట్రెయిన్‌తో మార్కెట్లోకి రానుంది. ఇందులో లిక్విడ్ కూల్డ్ బ్యాటరీ, పర్మినెంట్ మాగ్నెట్ సింక్రోనస్ మోటార్ ఉంటుంది. టియాగో ఈవీ పవర్‌ట్రెయిన్‌ను పంచ్ ఈవీలో చూడవచ్చు.

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం 23-5-2025





# ఫుల్‌మీల్స్‌లాంటి సినిమా



'ఈ సినిమాలో యాక్షన్, రొమాన్స్ సమపాళ్లలో ఉంటాయి. ఓ వినూత్నమైన కథతో రూపొందించాం. తప్పకుండా తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిన ఒదిస్తుంది' అన్నారు అగ్ర హీరో విజయ్ సేతుపతి. ఆయన నటించిన తాజా చిత్రం 'ఏస్' నేడు ప్రేక్షకుల ముందుకొస్తున్నది.

స్వీయ నిర్మాణ దర్శకత్వంలో అరుముగ కుమార్ తెరకెక్కించారు. రుక్మిణి వసంత్ కథానాయిక. ఈ చిత్రాన్ని శ్రీపద్మిని సినిమాస్ పతాకంపై బి.శివప్రసాద్ తెలుగులో విడుదల చేస్తున్నారు. గురువారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. గ్యాంబ్లింగ్ నేపథ్యం ఈ కథలో చిన్నభాగంగా మాత్రమే ఉంటుందని, క్రైమ్, కామెడీ, రొమాన్స్ అంశాలతో ఫుల్‌మీల్స్‌లాంటి సినిమా ఇదని దర్శకుడు అరుముగకుమార్ పేర్కొన్నారు. విజయ్ సేతుపతి అద్భుతమైన పెర్‌ఫార్మరని, అన్నీ కుదిరితే ఆయనతో 'రొమాంటిక్ డాన్' అనే చిత్రాన్ని త్వరలో ప్రకటిస్తానని నిర్మాత బి.శివప్రసాద్ తెలిపారు.

## సూర్యతో మరోమారు
# జతకట్టబోతున్న కీర్తి

కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు-న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ-నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోంది. సార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొంద నున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట. సూర్యా 46వ సినిమాగా ఈ చిత్రం రూపొందుతుండగా, ప్రస్తుతం ఈసినిమాకు సబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. 7 ఏళ్ల క్రితం సూర్య, కీర్తి సురేష్ కాంబినేషన్ లో గతంలో ఒక సినిమా వచ్చింది. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో వచ్చిన ఓ సినిమాలో వీరిద్దరు జంటగా నటించారు. కాని ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా వచ్చిన దాదాపు 7 సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ సూర్యతో కలిసి నటిస్తుంది. మరి ఈ చిత్రంతో అయిన అమ్మడి ఫేట్ మారుతుందా చూడాలి.

## మరోమారు
## రజనీ సార్‌తో
# ఫహాద్ స్క్రీన్ షేర్




మలయాళ నటుడే అయినా సౌత్‌లో సూపర్బ్ పాపులారిటీ తెచ్చుకున్నాడు ఫహాద్ ఫాజిల్. 'పార్టీ లేదా పుష్పా' అనే డైలాగ్‌తో తెలుగులో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. అలాగే పలువురు స్టార్ హీరోల చిత్రాల్లో నటించి తనదైన యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసిన ఫహాద్.. ఓ క్రేజీ కాంబోను రిపీట్ చేయబోతున్నాడట. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్'లో కీలక పాత్ర పోషించిన ఫహాద్.. మరోసారి రజినీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు- తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందిస్తున్న 'జైలర్ 2'లో ఓ ఇంపార్టెరట్ రోల్ కోసం ఫహాద్‌ను సంప్రదించగా, తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. త్వరలోనే ఈ క్రేజీ కాంబోపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. 'వేట్టయాన్'లో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలవగా, 'జైలర్ 2' చిత్రంపైనా అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే 'జైలర్'లో అతిథి పాత్రలు పోషించిన మోహన్ లాల్, శివ రాజ్‌కుమార్‌లు ఇందులోనూ కొనసాగుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

## కొందరితో బంధానికి
# నిర్వచనం ఉండదు
### సమంతతో సినిమా చేస్తానన్న సుధా కొంగర

కొందరితో బంధం బలంగా ఉంటుందని..దానికి నిర్వచనం ఇవ్వలేమని ప్రముఖ నటి సమంత అన్నారు. ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేనని అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు- నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటు-ందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయని సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు.సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం' అని చెప్పారు.



Editer : Gunnala Anil Reddy,Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656